
సెప్టెంబర్
1-15 కార్యక్రమాలు

వెల 35
పైసలు


22.
8.
67








ఎ. నారాయణ అయ్యర్: గోటువాద్యం (మద్రాస్, సెప్టెంబ: 7)



భీమసేన్ జోషి హిందుస్థానీ శాస్త్రీయ సంగీత్ (బెంగుళూర్, సెప్టెంబర్ 12



సేలం ఎస్. జయలక్ష్మి: గాత్రం (మద్రాస్, సెప్టెంబర్ 3)



కె పుష్ప: గాత్రం
(హైదరాబాద్, సెప్టెంబర్ 10)



ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం: గాత్రం
(విజయవాడ, సెప్టెంబర్ 5,



ఎన్. సిహెచ్. సత్యనారాయణ, గాత్రం
(హైదరాబాద్, సెప్టెంబర్ 2)

వాణి
ప్రతినెలా 7, 22 తేదీలలో వెలువడును.
విడి ప్రతి వెల 35 నయాపైసలు.
సం॥ చందా రూ. 8.40 పై. (పోస్టేజి సహా)
సంవత్సరమునకు తక్కువ చందా
అంగీకరింపబడదు.
ఇతర వివరములకు :
ఎడిటర్ : "వాణి"
ఆల్ ఇండియా రేడియో మద్రాస్-4.
ఫోన్ నెం. 71041 ఎక్స్టెన్షన్స్ 243 & 245



ALL INDIA RADIO

It Pays to Advertise
in
VANI
For advt. rates and other
particulars please write to:
The Editor: VANI
ALL INDIA RADIO, MADRAS-4.
Phone: 71041 Extn. 243 & 245

సంపుటము XIX　　వాణి 22—8—1967　　సంచిక 7

మన సాహిత్యములో హాస్యము: తెనాలి రామకృష్ణుడు

రావూరి దొరసామి శర్మ

సహితం రస సంయుక్తం తదేవ సాహిత్యమ్—రససంయుక్తమైనది సాహిత్యము. రసము ఆనందసంధాయకము. సాహిత్య ప్రయోజనములలో ప్రధానమైనది ఆనందము. రసములు తొమ్మిది. అవి శృంగార, హాస్య, కరుణ, రౌద్ర, వీర, భయానక, భీభత్స, అద్భుత, శాంతములు శృంగార ఏక ఏవరసః—అని శృంగారమొక్కటే ప్రధాన రసముగా చెప్పుదురు తన నిర్దేశక్రమములో సాహిత్య శాస్త్రములలో శృంగారము తర్వాత హాస్యము పేర్కొనబడియున్నది. వికృత వేషభాషలను గనుటవలన వినుటవలన గలుగు మనోవికారమే హాసమనియు, అదియే పరిపక్వమై హాస్యమగుననియు ఆలంకారిక నిర్దేశము. మన ప్రాచీన కావ్యప్రబంధములలో అంతో యింతో హాస్యము లేకపోలేదు. పరిహాస ప్రసంగములేని వాక్యమున్ గ్రాసము లేని కావ్యకౌలుగానిని యని కవిసూక్తి. కాని హాస్యము అంగముగానే కానవచ్చెను. ప్రహసనములలో మాత్రము పేరికి దగినట్లు హాస్యము అంగిరసముగానుండక తప్పినదిగాదు.

వికృతములగు వేషభాషాదుల నవ్వించు పరియాచకపు తెలుంగే హాస్యము-హాస్యములో తీవ్ర విమర్శనాదృష్టి యొక్క లోటు ఉండును. దూషణప్రాయమైన హాస్యమును గలదు. మరి ప్రాచీనుల హాస్యము అనశ్యములను అసభ్యములను వర్ణించుటయందు మాత్రము చరితార్థమయినది కావుననే హాస్యరసప్రధానములగు ప్రాచీన ప్రహసనముల నేటి నాగరికులు చదువ నిచ్చగింపరు. అదియునుగాక మనవారు హాస్యరస పోషణకు బూతులే ప్రధానమని భావించిరి. బూతు కవిత్వమున పూర్ణులమని పొగడు కొన్న కవులును గలరు. మన వాఙ్మయమున హాస్యకవిత మూడు రకములుగా నున్నది ౧. చాటువులు. ౨. గ్రంథములలో అటనట సందర్భోచితముగానున్న పద్యములు. ౩ హాస్యరస ప్రధాన కావ్యములు. శ్రీనాథాదుల చాటువులు పెక్కులు హాస్యరస ప్రచురములు. భారతాదులలోను ప్రబంధములలోను అటనట మృదుహాస్య చమత్కృత పద్యములు గాంచవచ్చును. శతకములలో అనేకములు హాస్యరసాత్మకములు. కవి చౌడప్ప, చంద్రశేఖర, వేణుగోపాలాది శతకము లిందుల కుదాహరణములు. క్రీడాభిరామము హాస్యరసాభిరామము. వేమన పద్యము లనేకములు హాస్యరస గుళికలు. కూచిమంచి జగ్గకవి చంద్రరేఖా విలాసము హాస్యరస ప్రబంధరాజము.

ఇంక తెనాలి రామకృష్ణుని హాస్యమును గూర్చి ముచ్చటింతము. గ్రంథస్థముగా కానరాదు. కవియు చెప్పుకోలేదు. కాని తెనాలి రామకృష్ణునకు వికటకవి యను బిరుదము జగత్ప్రసిద్ధము. ఇతడు వికటకవిత్వమునకు అనగా హాస్యకవిత్వమునకు పెట్టిన పేరు. ఇతని పేరు ఇతని హాస్యకథలు దక్షిణదేశమందంతట ప్రచారములో నున్నది. ఈ కథలు రెండు తెరంగులు. దెబ్బలబహుమానం, పాలుత్రాగని పిల్లి, నల్లకుక్క తెల్లచేయుట, ప్రత్యక్ష పురా

ఈ సంచికలో

ముఖచిత్రం: విఘ్నేశ్వరుడు
చిత్రకారుడు: మారేమండ శ్రీనివాసరావు
[వినాయక చతుర్థి సందర్భమున సెప్టెంబర్ 7వ తేదీ వివిధ కేంద్రాలనుండి ప్రత్యేక కార్యక్రమాలను వినవచ్చును.]

ణము, దొంగచే సిరు తోగించుట మున్నగు పిట్టకథలు-మొదలి కోవకుఁజెందినవి. ఇవి పూర్తిగా నమ్మఁదగినవిగావు. కల్పిత ములు. ఇవి ముఖ్యముగా తమిళాది భాషలలో ప్రచారములో నున్నవి. కవుల నధిక్షేపించుచుఁ బరిహసించుచుఁ జెప్పిన ప ద్యముల విదర్భవములో నున్న చిత్వద్గోష్టికథలు రెండవ తెగకుఁ జెందినవి. ఇవియన్ని కాకున్న కొన్నియైన విశ్వసింపఁదగినవై యున్నవి. ఆ మొదటిరకపు కథలే చదివి నమ్మికొని రామ కృష్ణుఁడు కొంటె యనుకొన్నాఁడు ఇతర భాషావేత్తలు సామాన్య జనుల. మహాకవి యని వారికిఁ దెలియదు పాపము. అది యటుండనిండు.

రామకృష్ణునకు తొలుత రామలింగమని పేరు. వైష్ణవ మత ప్రాబల్యముగల యాకాలములో కృష్ణరాయల యాస్థాన ప్రవేశమునకై కాఁబోలు రామలింగఁడు రామకృష్ణుఁడైనాఁడు ఇట్టి పేరి మార్పులునాఁడే కాక నేఁడునున్నవి. తెనాలి రామకృష్ణ కవి శ్రీకృష్ణరాయల యాస్థానములోని యష్టదిగ్గజకవులలో నొకఁడు. ఇతఁడు నూనూఁగు మీసాల నూత్నయౌవనమున రాయల కొలువులో నలంకరించి యున్నవాఁడు. కావుననే విద్వత్కవి గోష్ఠిలో అపరిమిత హాస్యము గావించుచు వికటకవి విఖ్యాతిని బడసినాఁడు.

ఈతని రచనలలో అతి ప్రశస్తమైన యుద్గ్రంథము పాండు రంగమాహాత్మ్యము దీని నీతఁడు రాయల యనంతరము విరూరి వేదాద్రిమంత్రి కంకితము చేసెను. ప్రాయమి చక్రవాలి ప్రాంతి దశలో తపఃపూతమయమగ రచించిన భక్తిప్రతిపాదకమగు పాండు రంగమాహాత్మ్యములో హాస్యమునకట్టి యవకాశము లేదు. కాని యందు పదగుంభనమునను వాక్యవిన్యాసములోను భావ వియోజనమందును హాస్యము వ్యక్తము చేసి యున్నాఁడు. మరి కేవలము బూతులతో నిండిన హాస్యకృతు లీతనివి కలవని చెప్పుదురు.

ముందుగ అతని విద్వద్గోష్ఠిలోని హాస్యమును చవిచూచి తర్వాత అతని గ్రంథములోని హాస్యఘట్టములను తెలిపెదను.

ఒకనాడు అల్లసాని పెద్దన రాయలిచ్చిన సమస్యను పూరించుచు, కలనాఁటి ధనము లక్కఱ. గలనాఁటికి దాఁచఁగ మలగ ప్పని వశమా, నెలకతిమినాఁటి వెన్నెల, యెలవడునే గాదెఁ బోయ అమవసనిశికిన్—అని చదువఁగా, అందలి అమవస నిశి యను శబ్దము వికృతముగాఁ దోఁచుటచే రామకృష్ణుఁ డిట్లు పరిహసించెను.

ఎమిటని నెపితిని కవితము .
బహుపది వెలిపుచ్చుకోయవడిఁదిని నెపితో

ఇంకా, ఆమె కుట్టుపని
నేర్చుకొనక ముందే....

ఆమె ఆదా చేయుట నేర్చుకో నారంభించింది

ఆమె ఏమి ఆదాచేసిందో లెక్కలేదు. కాని
ఆమె ఆదా చేసే అలవాటును
ఆరంభించింది. ప్రాముఖ్యమైన విషయం
అదే, మీ పిల్లలకు ఇప్పటికైనా ఆదాచేయుట
నేర్పితిరా ? స్టేట్ బ్యాంక్‌లో వారికి
ఒక సేవింగ్స్ అక్కౌంటును
ప్రారంభించండి. ఆదా చేయనారంభించుటకు
చాలా చిన్నతనం ఎప్పటికీ లేదు.

స్టేట్ బ్యాంక్ సేవ నిమిత్తం

(Advt.

ఉమెతక్కయదివి సెపితో
అమవసనిసి అన్నమాట అలసని పెదనా.

ఇట్లు పరిహసించెనేకాని పెద్దనయందు మన కవికి పెద్ద గౌరవము, కలదని యాతనిదేయగు నీ పద్యము చాటుచున్నది.

(తరువాయి 45-వ పేజీలో)

సాపేక్షతావాదము

డా॥ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

నాసి తొమ్మిదోయేట అనంతపురంలో అయిదోక్లాసు చదివేను. నలభై యేళ్ళ తర్వాత మళ్ళీ వెళ్లాను ఆ వూరు. ఆనాటి దేవరకొండ యీనాడు పొట్టి అయిపోయినట్టూ అప్పటి చెరువు ముందరి మైదానం యీనాడు చిన్నదై పోయినట్టూ అనిపించింది. అర్జంటుగా రెల్లో మా వూరికి ప్రయాణం చేస్తూంటే ఆ రైలులోనే అండమానులకు పంపబడుతూన్న ఖైదీ తాలూకు బంధువులు ఆతణ్ని చూడడానికి ఒక స్టేషనుకి వచ్చారు. ఇదేమిటీ రైలు అరగంట ఆగిపోయిందీ అనుకున్నాను నేను, ఆ బంధువులలో ఒకాయన అయిదు నిమిషాలైనా ఆగలేదేమిటీ అంటున్నాడు, ఇది చిత్రం కాదా అని నేనంటే వాచీ పెట్టుకు చూస్తుంటే మీకు ఇలాగా వారికి అలాగా అనిపించకపోయివుండును అని మీరంటారు

మంచిమాటే, అయితేమరి వినండి గజముబద్దలూ వాచీసెకనులూ ఇరుమాయే ఉదాహరణలు. మీరు ఒక రాకెట్టు ఎక్కి మా ముందునుంచి జోరుగా దూసుకుపోతున్నారు. మేము భూమిమీద వుండి అతి విశదమైన కొలబద్దతో మీరు అడ్డముగా పట్టుకున్న గజముబద్దని కొలిచాము. అయిన్‌స్టీను అంటాడుగదా, మీ కొలబద్ద మా కొలతలో అంతే మాకు సాపేక్షంగా కుంచించుకున్నట్టూ, మాచేతి గజము మీ కొలతల ప్రకారం అంతే మీకు సాపేక్షంగా కుంచించుకున్నట్టూ కనబడుతుందంటాడు. మా వాచీ సెకనులు పొడుగైనట్టు మీకూ మీ వాచీ సెకనులు పొడుగైనట్టు మాకూ కనిపిస్తాయట. ఈ తేడాలు వాచీలూ కొలబద్దలూ తేడా అవడంవల్లకాదు. మమ్మల్నిబట్టి మీరూ, మిమ్మల్నిబట్టి మేమూ కదిలిపోతూండడమువల్లనట అయితే మీ మా కొలతలలో ఏది కచ్చితమూ అని అడిగితే కచ్చితము అన్నది మీ మీ కొలతలకుంటె వేరుగా ఏదీలేదనీ మీకు మీవి మాకు మావి కచ్చితము అనీ అంటాడు. కచ్చితము అన్నది వేరే ఏమీ లేదూ? మాది మాకూ మీది మీకూనా? ఇదేమిటీ? అంటారు?

ఇంకొక ఉదాహరణ వినండి. రైలుస్టేషను ప్లాటుఫారమ్మీద మీరు నిలబడివున్నారూ రైలు ఆగకుండా వెళ్ళిపోతోంది రైలులో సరిగ్గా మధ్యలి ద్వారం దగ్గర అందమైన గార్డు నిలబడివున్నాడు. కదలిపోయే రైలులో సరిగ్గా ముందుకు వచ్చిన క్షణంలో అనుకోని సంఘటన జరిగిందనుకోవున్నాడు అయిన్‌స్టీను. గభీమని రెండు పిడుగులుపడి అటు చివర ఇంజను డ్రైవరూ ఇటు చివర గార్డూ చచ్చిపోయారు. అయిన్‌స్టీను అడుగుతాడుగదా వారిద్దరిలో ఎవరు ముందు చచ్చిపోయారూ? అని మీరు వారిద్దరికీ సమదూరంలో ఉన్నారూ మెఱుపుల వెలుగు మీకు ఇటు ఇంజనువైపునుంచీ అటు గార్డువైపునుంచీ ఒకే కాలం ప్రయాణించి చేరుతుంది కనక, కోర్టులో సాక్ష్యం ఇవ్వవలసి వచ్చినా మీరు వారిద్దరూ ఒకేసారి చచ్చిపోయారు, లేదా ఏమీ చెప్పలేను అని చెప్తారు. ... ఆ దరిగార్డుగారు? ఆయన ఇంజనువైపు ప్రయాణిస్తున్నాడు గదా? ఇంజను వద్ద మెరిసిన మెరుపు అతణ్ని చేరడానికి వస్తూంటే వాడు దానివైపు ప్రయాణిస్తూ కలుసుకుంటూ గార్డు దగ్గర మెరుపు అతణ్ని కొంత ఆలస్యంగా అందుకుంది కనక అతడు డ్రైవరే ముందు పోయాడు అంటాడు. అదీ నిజమే ఏది రైటు? అన్న ప్రశ్నకి వీలులేదూ యీ తేడా గమనస్థితివల్ల సహజంగా వచ్చినదే అంటాడు.



శ్రీ ... వేణు... (ఫోటో ...)
(బెంగుళూర్, సెప్టెంబర్ 6)

అయితే మొత్తానికి తేలిందేమిటీ? మన కొలవబద్దల్లూ సెకనులూ సమయనిర్దేశాలూ మనవి మన పక్కనుంచి గమిస్తూన్నట్లు తోచేవారి కొలబద్దలూ సెకనులూ వారివి. ఇలాగ, కొలతలు అన్నీ ఎవరికి వారే యమునాతీరేలాగే చేసుకుంటున్నామా? అందరికీ సమానంగా వర్తించేవి ఏమీలేదా? అని అడిగితే అయిన్‌స్టీను అన్నాడూ కొలతల తేడాలు పెద్దవి గనకగాని లెక్కపెట్టవలసినంతస్థాయి ఉన్న తేడాలు లెక్కవేసుకోవచ్చునన్నాడు. వెలుతురు వేగముందా వేగంగా ప్రయాణించేవారు కొలిచినా స్థిరంగా ఉన్నవారు కొలిచినా ఒకటే వస్తుందట. అతని సాపేక్షతావాదానికి ముఖ్య ఫలము ఇది. దీని సొగసు తెలియచెప్పాలంటే ఉదాహరణ ఇవ్వాలి. చెట్టుకింద కూర్చున్నవాడూ సైకిలు తొక్కుతూన్నవాడూ కారులో వెళ్ళేవాడూ రైలు ఎంత వేగంతో పోతోందీ అని లెక్కవేస్తున్నారనుకోండి అందరికీ ఒకే కొలరాదుగా? ఎవరికివచ్చిన కొలవారి వేగాన్నిబట్టి మారుతూంటుంది. ఇప్పుడు వీరంతా రైలులో వాడితో సహా ఆ పక్కనుంచే ప్రసరించే వెల్తురు ఎంత వేగంతో ప్రయాణిస్తోంది అని కొలిచారనుకోండి. సాపేక్షతావాదం అంటుందీ అందరికీ ఒకే కొలవస్తుందంటుంది. ఈ అభిప్రాయము మింగుడుపడడము కష్టమైతే కావచ్చును గాని నిజము మాత్రమూను. ఇంకొంచెం విడ్డూరంగా ఉంటాయి. సాపేక్షతా ఫలితాలు వరుసగా వినండి ... రైలుపెట్టె మీరుంటే ఆ పెట్టె కదలకుండానే ఉన్నదో లేక సమానవేగంతో జోరుగా ప్రయాణిస్తోందో మీరు కనిపెట్టలేరట ... యంత్రాన్ని మీకు ఇచ్చి చేసినాసరే. ఇది ఒకటి. వెల్తురుయొక్క వేగము ఎవరు కొలిచినా ఒకటే అన్నది రెండు. ఏ వస్తువైనా వెలుగు వేగాన్ని అందుకోలేదు. నువ్వూ ఏమీ అంటే వెలుగు అంత వేగంతో పోయే వస్తువు మన దృష్టికి పూర్తిగా కనబడకుండా మాయమైపోతుంది. అసలు వస్తువేదీ? ఆ వస్తువు బరువు దాని వేగాన్నిబట్టి ఉష్ణతనిబట్టి పెరుగు

ట్రాన్సిస్టర్ రేడియోలు అద్భుతంగా



ఎవరెడి 'ఎనర్జయిజర్' బ్యాటరీలతో పనిచేస్తాయి



UC 3775

తుందిట. అంటే శక్తికి వస్తుగుణమున్నదన్న మాట. వెలుగు వస్తువు శక్తిగానూ శక్తి వస్తువుగానూ మారగలవుట. ఐసు యురేనియము అనే ధాతువు మూడుకాలాలు. వాటిలో ఒక రతిపు పరమాణువును విబద్దలు చేస్తే కొంచెపాటి రవ్వశక్తిగా మారుతుంది. అలాగ, అటులాటి రవ్వలు ఒక్కమారు శక్తిగా మారడమే యాటం బాంబు. పేదమంటే అయిన్‌స్టీను యాటం బాంబు తయారుచేశాడా? అంటారేమో? లేదు. అతడు వస్తువు శక్తిగా మారడానికి వీలున్నది అని చెప్పేడు. వైజ్ఞానికులు యురేనియము కేంద్రకపు రవ్వను శక్తిగా మారుతుందని గుర్తించారూ వెళ నాయకులు బాంబు తయారుచెయ్యమన్నారు.

వెల్తురు కిరణాలు

మళ్ళీ సాపేక్షతావాదానికి వద్దాము. ఇంతమట్టుకు చెప్పినది పరిమిత సాపేక్షతా వాదము. ఇది కదలకుండా ఒక చోట ఉన్నవాళ్ళకి వాళ్ళకి సాపేక్షంగా సమానవేగంతో కదిలిపోతూన్నవాళ్ళకి మాత్రమే అన్వయమౌతుంది. సమాన వేగంతో కాక క్షణ క్షణమూ త్వరితమౌతున్న వేగంతో పోతూన్న వాళ్ళకి వర్తించేటట్టుగా అయిన్‌స్టీను సరిదితే పరిమిత సాపేక్షతావాదము సార్వత్రిక సాపేక్షతావాదము అయింది, పరిమిత సాపేక్షతా వాదము మన నమ్మకాల్ని కొన్నిటిని కదలవేసినట్లే ఈ సార్వత్రిక సాపేక్షతా వాదముకూడా కదలవేసింది. న్యూటను కాలంనుంచీ అనుకుంటున్నాం, ఒక పెద్ద వస్తువు వకన వించి చిన్నవస్తువు పోతూ ఆ పెద్దవస్తువు ఆకర్షణశక్తికి కొద్దిగా ఆ పెద్ద వస్తువువైపు మొగ్గి ప్రయాణిస్తుందని. సార్వత్రిక సాపేక్షత ఆకర్షణశక్తి ఏమీ కాదంటుంది, పెద్ద వస్తువుకు చేరువగా పడేచిన్నవస్తువుకు తాను పడే దారులు పెద్దవస్తువువైపు మొగ్గివుంటాయట. ఆ దారులోంచి పడేటప్పుడు చిన్నవస్తువువైపు మొగ్గిపడుతుందట. న్యూటను వస్తువుకి ఆరోపించిన ఆకర్షణశక్తిని అయిన్‌స్టీను వస్తువువల్ల వికృతి పొందిన దారుల ప్రకృతికి ఆరోపించాడు. అంతమాత్రమే ఐతే జరిగే దృశ్యాన్ని వర్ణించడానికి వివాదమైతేనేం? అనుకునేవారు. అయిన్‌స్టీను ఆ వంపుదారుల వెంబడిని వస్తువులే కాదు వెల్తురు కిరణాలూ మొగ్గుతాయి అన్నాడు. ఇది న్యూటను చెప్పలేదు. సోదాచూస్తే సూర్యుడి వెనకాలి నక్షత్రాల కిరణాలు సూర్యగోళము సమీపంగా దాటుకు వస్తూన్నప్పుడు అయిన్‌స్టీను చెప్పినట్లే సూర్యుడివేపు మొగ్గేయి. సంపూర్ణ సూర్యగ్రహణకాలంలో చూశారు.


సార్వత్రిక సాపేక్షత

సూర్యుడవంటి పెద్ద గోళాల నుంచి వచ్చే వెల్తురులోని ఇంద్రధనుస్సు రంగుల కిరణాలు సార్వత్రిక వాదానుసారంగా ఎరుపువేపు కొంచెం మొగ్గాలి మొగ్గేయికూడాను. బుధగ్రహం సూర్యునిచుట్టూ తిరిగే కక్ష్య స్థిరంగా వుండక సూర్యుడి చుట్టూరా మెల్లిగా తిరుగుతుందన్న, పరిమిత సాపేక్షకలాగే సార్వత్రిక సాపేక్షతకూడా కొత్తవిజ్ఞానపు పంట పడింది.

విశ్వముయొక్క రూపము


మన విశ్వముయొక్క రూపము - సూర్యుడూ గ్రహాలూ నక్షత్రాలూ ఇంకా దూరంలో వున్న నెబ్యులాలూ, జ్యోతిర్మేఘాలూ, ఇవన్నీ చేరిన మహావిశ్వముయొక్క రూపము ఏ రీతిగా వున్నది? అన్న ప్రశ్నకి సార్వత్రిక సాపేక్షత పెద్దగోళము లాగ ఉంది అంటుంది. ఆకాశము వంగివంగి మళ్ళీ కలుసుకుంటుందిటా, సూర్యుడి దగ్గర బయలుదేరిన వెల్తురు భూమిమీద ఒకే దిక్కుకి బయలుదేరి పయనిస్తే క్రమానంగాగే తిరిగి తిరిగి బయలుదేరిన చోటుకి వస్తుందట.

సార్వత్రిక సాపేక్షత, విద్యుచ్ఛక్తులనూ పరమాణు గర్భశక్తులనూ కూడ గలుపుకుని ఏకీకృత క్షేత్ర వాదముగా రూపించగలిగితే ఇంకా వింతలు బయటపడతాయి. వేచి ఉందాము ఆ రోజుకోసము.



ప్రత్యేకంగా అన్ని రకాల రేడియోలు ట్రాన్సిస్టర్ పరికరాలకోసం తయారు చేయబడ్డాయి





ఈ రకాలన్నీ కొరత లేకుండా లభిస్తున్నాయి!



UC 3775A

జీవితం నేర్పిన పాఠాలు - పత్రికా రచయితగా

నార్ల వెంకటేశ్వరరావు

నిశితంగా ఆలోచిస్తే, విశాలంగా పరిశీలిస్తే జీవితంతో సన్నిహిత సంబంధం లేనిది మానవ సమాజంలో, సంస్కృతిలో ఏదీ లేదు. మన సారస్వతం జీవితానికి అర్థకల్పన. మన సంగీతం జీవిత మాధుర్యవ్యక్తీకరణ. మన నృత్యం జీవితానంద ప్రదర్శన. మన చిత్ర, శిల్ప కళలు జీవిత సౌందర్యాన్వేషణ. మన వైజ్ఞానిక శాస్త్రాలు జీవిత రహస్య పరిశోధన. మన మతాల జీవిత లక్ష్య నిర్దేశం. ఇహాన్ని కోపి, పరంకోసం పరితపిస్తున్నవారైనా కోరుతున్నది అశాశ్వతమైన ఈ జీవితం స్థానంలో శాశ్వతమైన మరొక జీవితం కోసమే.

తక్కిన వాటికంటే కూడా జీవితానికి సన్నిహితమైంది జర్నలిజం. దైనందిన జీవితానికి దర్పణమే జర్నలిజం. ఈ కారణాన తక్కిన వారి కంటె జర్నలిస్టు జీవితంతో మరింతగా సంబంధం పెట్టుకోవాలి. మరింతగా దాని నుంచి పాఠాలు నేర్చుకోవాలి.

ఫ్లీట్‌స్ట్రీట్ పద్ధతులు

ఈనాటి పరిస్థితులు కొంతవరకు భిన్నంగా వున్నా, రెండు తరాల క్రితం వరకు బ్రిటిషు జర్నలిజంలో ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి యూనివర్శిటీల పట్టభద్రులకు స్థానం లభించేది కాదు. ఈ పెద్ద చదువులు చదివిన వారికి పుస్తకాలతో వున్నంత పరిచయం బ్రతుకుతో వుండదనీ— వారు నిత్య జీవిత సమస్యల వాటి పరిణామాలను సరిగా అర్థం చేసుకోలేరనీ— తమ పాండిత్య ప్రదర్శనకు వారు అనవసర ప్రయత్నం చేస్తారనీ-సామాన్య పాఠకులకు అర్థం కాని పద జాలాన్ని వాడతారనీ వారిని ఫ్లీట్‌స్ట్రీట్‌లో అడుగు పెట్టనిచ్చేవారు కాదు. లండన్‌లోని ఒక వీధి పేరు "ఫ్లీట్‌స్ట్రీట్" అని నేను వివరించి చెప్పనక్కరలేదేమో. ముఖ్యమైన పత్రికలన్నీ ఆ వీధినుంచే. లేదా దాని చుట్టుప్రక్కలనుంచే వెలువడుతున్నాయి కాబట్టి, జర్నలిజానికే "ఫ్లీట్ స్ట్రీట్" ఒక పర్యాయ పదమైందని కూడా చెప్పనక్కరలేదేమో. పెక్కుమంది జర్నలిస్టుల దృష్టిలో ఈ ఫ్లీట్ స్ట్రీట్ ఒక కాశీ ఒక సౌరాష్ట్ర్, ఒక మక్కా, ఒక జెరూసలెం. నాల్గుసార్లు లండన్‌లో మకాం చేసినప్పుడు ఒక నలభై సార్లైనా ఈ వీధికి నేను తీర్థయాత్ర చేసి వుండాలి.

వెనుకటి పరిస్థితులు కొంతవరకు మారినా, ఇప్పుడైనా ఫ్లీట్ స్ట్రీట్‌లోకి ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి యూనివర్శిటీల పట్టభద్రులకంటె ఏదైనా ఒక చిన్న బస్తీలో, ఏదైనా ఒక చిన్న పత్రికలో పనిచేసి, దక్కా మొక్కీలు బాగా తిని, రాటు తేలినవారికే తేలికగా ప్రవేశం లభిస్తుంది. ఒక చిన్న బస్తీలో, ఒక చిన్న పత్రికలో పనిచేసే వారు రిపోర్టింగ్ దగ్గర నుంచి లీడర్ రైటింగ్ వరకు సమస్తం చేయవలసి వుంటుంది. ఇందువల్ల జర్నలిజంలో "అ" నుంచి "హ" వరకు సమస్తంలో వారు ప్రవేశాన్ని—ప్రవేశాన్ని మాత్రమే కాదు, ప్రజ్ఞను కూడా సంపాదిస్తారు. ఇంతే కాక మరొక సదవకాశం కూడా వీరికి లభిస్తుంది. ఒక మహానగరంలోకంటే ఒక చిన్న పట్టణంలో ఎక్కువమందితో, ఎక్కువగా పరిచయం కల్పించుకోవడం, మానవస్వభావాన్ని, సమస్యలను ఎక్కువగా తెలుసుకోవడం సాధ్యపడుతుంది. ఇందువల్ల జీవితానుభవం ఎక్కువగా లభిస్తుంది.


తొలిగానే పెద్దపదవిలో ప్రవేశిస్తే ఇతర రంగాలలో రాణిస్తారేమో కాని, జర్నలిజంలో కాదు. కింద మెట్టునుంచి పైదానివరకు ఎక్కివెళ్ళేవారే దానిలో ఎక్కువగా రాణిస్తారు. లండన్‌లో ఈవినింగ్ న్యూస్ ఆఫీసుకు నేను వెళ్ళినప్పుడు ఆ పత్రికలో ఫారిన్ న్యూస్ డిపార్టుమెంటులో పనిచేస్తున్న ఒక సబ్ ఎడిటర్‌ను ఆ కార్యాలయంలోని వివిధ శాఖలను చూపించటానికి నియోగించారు. అతడు నూనూగు మీసాల కుర్రవాడు. "ఇంతకుముందు నీవు ఎక్కడ పనిచేశావు? ఏమి పని చేశావు?" అని నేనడిగి విచారించగా అదే ఆఫీసులో ఆఫీస్ బోయ్‌గా చేరినట్టు చెప్పాడు. ఇది 196 నాటిమాట. ఈనాడు ఆ కుర్రవాడు ఏదో ఒక ప్రతికకు ఎడిటర్‌గా వున్నాడంటే నా మట్టుకు నేను ఆశ్చర్యపడను.

ఆఫీస్ బోయ్‌గా కాదు కాని, నా జర్నలిస్టు జీవితం కిందిమెట్టులోనే ప్రారంభమైంది. నా తొలి ఉద్యోగం ప్రకాశం పంతులుగారి "స్వరాజ్య"లో రిపోర్టర్‌గా. నా జీతం నెలకు పాతిక రూపాయలు. ట్రామ్ ప్యాస్ కోసం మరొక అయిదు. ఈ కొద్దిపాటి జీతమైనా పూర్తిగా ముట్టలేదు. మొత్తం తొమ్మిది నెలలు కాబోలు అక్కడ పనిచేశాను. నా చేతికి వచ్చింది మాత్రం పూర్తిగా నాలుగు నెలల జీతమైనా కాదు. అయినా "స్వరాజ్య"లో పనిచేయటం నా అదృష్టంగానే భావిస్తున్నాను.

అనుభవాలు, అవకాశాలు

రిపోర్టర్‌గా చేరిన వారానికే అనాటి "స్వరాజ్య" ఎడిటర్ శ్రీ ఖాసా సుబ్బారావుగారు "ప్రూఫ్ రీడింగ్ చాలా ఘోరంగా వుంటున్నది. ఆ డిపార్టుమెంటులో నాలుగువారాలు పనిచేయరాదా?" అన్నారు. ఆ నాలుగువారాలు నిండేసరికి ప్రూఫ్ రీడింగ్‌లో కొంత ప్రవేశం లభించింది. ఆసారి సుబ్బారావుగారు తాము ఎడిటర్‌గా చేరిన మూడు నెలలకే ఆ పదవినుంచి ఏదో కొన్ని కారణాలవల్ల తప్పుకున్నారు. అంతట ఒక సీనియర్ సబ్ ఎడిటర్ యాక్టింగ్ ఎడిటర్ అయ్యాడు. అతగాడు నన్ను పగలు సబ్ ఎడిటర్‌గా సాయంత్రంపూట—ఆనవపు డ్యూటీ క్రింద—రిపోర్టర్‌గా నియోగించాడు.

జీతాలు ముట్టటంలేదని మరికొందరు జారుకోగా, తర్వాత నేను నైట్ ఎడిటర్‌గా పని చేయవలసి వచ్చింది. "స్వరాజ్య"కు "మార్నింగ్ ఎడిషన్" అనేది లేదు. అయినా రాత్రిపూట పని చేయడం అవసరమున్నది. రెండు లైనో మెషిన్లతో రాత్రిపూట కూడా కంపోజింగ్ చేయించకపోతే మర్నాటి సాయంత్రానికి ఎనిమిది పేజీల పత్రిక బయటికి రాదని. ప్రతి రాత్రి మూడు పేజీలకు సరిపడ మ్యాటర్ కంపోజ్ చేయించడం నా పని. తోడుకు మరెవరు లేనందున ఒంటిచేతిపై ఈపని పూర్తిగా చేయించాలి. టెలిగ్రాములు చాలా కొద్దిగా వచ్చేవి. వాటితోనే సరిపుచ్చితే ఒక పేజీ అయినా పూర్తిగా నిండేది కాదు. అందువల్ల ఎక్స్ఛేంజి కింద వచ్చే పత్రికలలోని వార్తలను, వ్యాసాలను కత్తిరించి అవి కత్తిరింపులన్న సంగతిని దాచటం కోసం ఇటు మార్చి అటు మార్చి వాటికి కొత్త రూపం యివ్వవలసి వచ్చేది. అవసరమైతే ఒక్కడనే ఎనిమిది పేజీల దినపత్రికను ఒక్క చేతిపైగానే పూర్తిచేసి బయటికి పంపించగలనన్న గుండె నిబ్బరాన్ని ఈ అనుభవమే



శ్రీ గోవింద వల్లభ్ పంత్

[ఆయన 80-వ జన్మదినోత్సవ సందర్భమున సెప్టెంబర్ 10-వ తేదీ వివిధ కేంద్రాలనుండి ప్రత్యేక కార్యక్రమాలు వినవచ్చును.]

కాని అటు తర్వాత కలిగించింది. "ఇది నా డ్యూటీ అది కాదు" అని పట్టించుకోకుండా, ఏ పనిని నాకు అప్పగించినా, కొత్త అనుభవాన్ని గడించడానికి ఒక అవకాశంగా దాన్ని భావించి, శక్తివంచనలేకుండా దాన్ని చేయడంవల్లనే జర్నలిస్టుగా నేను ఇంతో అంతో రాణించగలిగినట్టు నా నమ్మకం.

అప్పట్టు చేస్తున్న పనిని అది ఏదైనా సరే మనస్సు పెట్టి చక్కగా చేయడం లోనే జీవితానందం. పగానికి పైగా వుండి తమ వృత్తి ధర్మాలను తీసుకోమంటూ నిర్వహించేవారు, తమ జీవితాలను తామై ఆనందమయం చేసుకుంటారు,

మానవస్వభావ పరిశీలన

"స్వరాజ్య"లో నేను ఉద్యోగంగా చేర్చుకోగలిగింది జర్నలిజం పద్ధతులనే అటు తర్వాత కొన్నాళ్ళకు ఒక దినపత్రికకు ఎడిటర్ కావడంతో మానవస్వభావాన్ని గురించి, జీవితాన్ని గురించి ఎన్నెన్నో విషయాలు నేర్చుకోగలిగాను. "పేరుగొప్ప ఊరుదిబ్బ" ఈ మాటలు ఎంతనిజమో జర్నలిస్టుకు తెలిసినంతగా ఇతరులకు తెలియడానికి వీలులేదు. గొప్పవారుగా చెల్లుతున్న వారితో జర్నలిస్టుకు అనునిత్యం సంబంధం తప్పదు. ఎంత ప్రయత్నించినా వారు తమ లోపాలను, దౌర్బల్యాలను జర్నలిస్టు నుంచి దాచిపెట్టలేరు. ఇందువల్లనే జర్నలిస్టులకు మానవస్వభావంలో విశ్వాసం తగ్గిపోవడం కద్దు అతడు ఒక "సినిక్"గా తయారు కావడం కద్దు. అయినా ఈ ప్రమాదంనుంచి అతడు తనను తాను కాపాడుకోడానికి గట్టి ప్రయత్నం చెయ్యాలి. మానవ స్వభావంపై విశ్వాసం చచ్చిపోయిన వానికి తనపై తనకే విశ్వాసం నశించిపోవచ్చు. తన నీడను చూచి తానే భయపడగల స్థితిలో పడిపోవచ్చు ఏ పట్టులో ఏమి పాము వున్నదో. ఈ సామెత కూడా పూర్తిగా నిజమన్న సంగతి జర్నలిస్టుకు పూర్తిగా అనుభవంలోకి వస్తుంది. అనామకులైన వారే కొన్ని కొన్ని పట్టాలలో ప్రాతినిధ్యవహించి సమస్యలుగా పరిణ మించేవన్ను అందు వల్ల జర్నలిస్టు ఎవరిని, దేన్ని నిర్లక్ష్యం చేయరాదు అతడు నిత్యం జాగరూకుడై వుండాలి సర్వసాక్షిగా వ్యవహరించాలి. పదిమంది ఒకచోట గుమిగూడితే ఎందుకు గుమికూడినారో తెలుసుకోడానికి అటు ఒకతూరి తొంగిచూడాలి, ఏదైనా ఒకమూల ఏదైనా దాని వెనుక ఏదైనా వార్తా విశేషం దాగి మణిగి వున్నదేమో అని పట్టిచూడాలి. ఈ సందర్భంలో స్వానుభవాలను కాక 'డెలేన్' అనుభవాలను చెప్పడం తగునేమో

ఆయన లండన్ టైమ్సు ఎడిటర్గా ప్రపంచ ప్రఖ్యాతి పొందినవాడు. ఒకనాడు డెలేన్ ఒక దర్జీ షాపుకు వెళ్ళాడు. ఆ షాపులో తనకు గడ్డం చేస్తున్న మంగలి మాటలపోగు. అంతకు ముందే ఒక లార్డ్ అయన పేరు ఈ క్షణాన నాకు గుర్తుకు రావడం లేదు— ఆ షాపుకు వచ్చి వెళ్ళాడని సరిగా అప్పుడే షాపులో వున్న తన డ్రెస్సర్తో ఆ లార్డ్ జబ్బున్న సేడు ఇంటున్న తన కుమార్తె పెండ్లి నెలరోజుల్లో వాయిదా వేస్తున్నట్టు కొడుతూ అది ప్రస్తావించాడని చెప్పాడు. ఆ మాట వినగానే సరిగా అప్పుడు ఇండియాలో వైస్రాయి పదవి ఖాళీ కాబోతున్న దన్న సంగతి డెలేన్ గుర్తుకు వచ్చింది మంగలి షాపునుంచి సరాసరి తన ఆఫీసుకు వెళ్ళి, ఫలానా లార్డ్ను ఇండియాకు వైస్రాయిగా పంపించబోతు న్నారన్న వార్తను ప్రచురించాడు. ఇప్పటివరకు ఆయన నియామకం పరమ రహస్యం. దాన్ని ఎవరు డెక్నేకు బయటపెట్టారని ఆ లార్డ్తోపాటు నాటి బ్రిటిషు ప్రధాని సయితం విస్తుపోయారు.

నిత్యజాగరూకత

ఈ సందర్భంలోనే కాక, ఇట్టి అన్య సందర్భాలలోను నిత్య జాగరూకతను, బుద్ధి నైశిత్యాన్ని ప్రదర్శించిన డెలేన్ వృద్ధాప్యం ప్రవేశించేసరికి యాదాటాపం మాటల వెనక దాగివున్న వార్తా విశేషాలను కనుక్కోగల తన శక్తిని కోల్పోయాడు. 1866 సెప్టెంబరు ప్రారంభంలో నాటి బ్రిటిష్ ప్రధాని "డెర్బీ" ఒకనాడు డెలేన్తో ప్రసంగిస్తూ "12వ తేదీన నేను అవ్బర్న్ వెడుతున్నాను. అక్కడి నుంచి హౌస్ అఫ్ కామన్స్కు తిరిగి రాను" అని చెప్పాడు. తాను లార్డ్ అని దాన్ని స్వీకరించబోతున్నట్టు కాదు పదవి త్యాగాన్ని వదులుకోబోతున్నట్టు ఈ మాటలద్వారా డెర్బీ స్పష్టంగా ధ్వనించాడు దాన్ని డెలేన్ గుర్తించి వుండడు. అప్పుడు "టైమ్సు" వంటి ఒక స్కూప్ ఇతర పత్రికలకు తెలియని వార్త - వచ్చి పడేది. ఈ విషయంలో తన జాగ్రత్త గురించిన తర్వాతనే మరి తాను ఎడిటర్గా వుండడం తగదని డెలేన్ తన పదవి నుంచి విరమించాడు


తస్మాత్ జాగ్రత!

జర్నలిస్టు ఎంతో మెలకువగా వుండకపోతే స్కూప్స్‌ను ఇతరులకు తెలియని వార్తలను చేజిక్కించుకొని పెట్టుకొనడమే కాక, లేనిపోని కంటా లను, గద్దిదాలు కొని తెచ్చుకోగల ప్రమాదంకూడా వున్నాది. ఈ విషయమైనా అనుభవం నా జర్నలిస్టు జీవితం ప్రారంభ దశలలో నాకు ఒక తెలుగు వారపత్రికలో అసిస్టెంటు ఎడిటర్ ఉద్యోగమిచ్చి ఆదరించిన మిత్రుడు చనిపోయిన తర్వాత ఏడాది తిరగకముందే ఆయన భార్యకూడా కాలధర్మం చెందింది. ఈ వార్తను ఆమె పుత్రుని వద్ద నాకు టెలిఫోన్లో తెలియజేస్తూ, భర్త గతించిన దుఃఖం కొద్దీ మంచం పట్టి, మరి తప్పి ఆమె మరణించినట్టు చెప్పాడు. నిజమే అను కుని, అయన చెప్పిన మాటలను చెప్పినట్టుగా నేను ప్రకటించాను అన్యధా కాని, నాకు తెలియలేదు సంతానం లేకుండా చనిపోయిన ఆ దంపతుల ఆస్తి విషయమై వారసులు కోర్టుకెక్కబోతున్నారని, ఆ దావా సందర్భంలో నేను ప్రచురించిన వార్త పతితప్పి ఆమె చచ్చిపోయిందన్న వార్త సాక్ష్యంగా ఉపయోగపడగలదన్న దురుద్దేశంలో అతడు ముందుగానే జాగ్రత్త పడ్డాడని

మెలకువగా వుండకపోతే ఇతర విధాల ప్రమాదాలుకూడా కొన్ని వస్తాయి. దురుద్దేశంతో , పగో చనిపోయాడని, అయన ఉత్తమ పురుషుడని అయన వివాహానికి సంతాపంగా హర్తాళ్ జరిగిందని కొందరు వ్రాయ వచ్చు. సంస్కారయుత వివాహం జరిగిం దని వ్రాయవచ్చు వాటిని నమ్మి ప్రచు రించి, రెండు, మూడు సార్లు నేను దెబ్బతిన్నాను. ఒక అబద్ధపు మరణ వార్త ప్రచురణ తర్వాత అందుకు పత్రికలో క్షమాపణ తెలిపినా, ది తెచ్చిన బడ పూర్తిగా తొలగదు "మీ వార్తవల్ల నాకు కీడు కలగకుండా నేను మృత్యుంజయ జపాన్ని జరిపిం చవలసి వచ్చింది, దాని ఖర్చులు పూర్తిగా చెల్లించాలి" అంటూ అతడు వెంటపడ్డాడు. ఈ అనుభవాల తర్వాత అప్పుడు నా ఆఫీసులో ఒక సహాయ సూత్రాన్ని మా పత్రికా విలేఖరులు స్వయంగా పరిశీలించినప్పుడు తప్ప వివాహవార్తలు మరణవార్తలు ప్రచు రించవద్దని.


అసిధారావ్రతం

జర్నలిజం ముఖ్యంగా దినపత్రికలకు సంబంధించిన జర్నలిజం— అసిధారావ్రతం వంటిది రాత్రింబవళ్ళు కష్టించి పనిచేస్తేనే తప్ప దానిలో రాణింపుకు రాలేరు. పైగా, గడియా రంతో పరుగుపందెం వేస్తూ వుండాలి త్వరత్వరగా నిర్ణయాలకు వస్తూ వుండాలి దూషణ భూషణలను కోపిం చక వార్తలు ప్రచురించాలి. వ్యాఖ్య చేయాలి త్వరగా ఆరోగ్యం చెడిపో గల ప్రమాదం ఈ వృత్తిలో వున్నది. అయినా, దీనిలో ఆనందంకూడా వున్నది ప్రజాబాహుళ్యానికి తెలియని వార్తలు— తెలుసుకోవాలని తహతహ లాడే వార్తలు—ముందుగా మీకు తెలియడం వాటిని మీరు ఇతరులకు తెలియజెయ్యడం—ఇది తెచ్చే ఆనం దం కొంత వార్తా పత్రికా స్వాతంత్ర్యం పత్రికా నిరంకుశత్వంపై సత్యం పక్షాన అన్యాయంపై నిత్యం యుద్ధం చేస్తున్నప్పుడు ఆనందం మరి కొంత. ఈ ఆనందమే లేకపోతే జర్నలిజం పెక్కుమందికి మోయరాని బరువుగానే తోస్తుంది.



ప్రసార విశేషాలు

అఖిల భారత సంగీత కార్యక్రమము



మునావర్ అలీఖాన్ (సెప్టెంబర్ 9)



నజీర్ అహ్మద్ ఖాన్ (సెప్టెంబర్ 2)

నజీర్ అహమద్‌ఖాన్ శ్రీ ఉస్మాన్ ఖాన్‌గారి పుత్రుడు, ఉస్తాద్ మమ్మాన్ ఖాన్‌గారి మనుమడు. నజీర్ అహమ్మద్ ఖాన్ బాలచిన్న వయస్సునందే తన తాతగారివద్ద నుండి సంగీతము నేర్చుకొని తరువాత తనతండ్రివద్ద నుండియు, తన మామగారయిన ఉస్తాద్ చాంద్‌ఖాన్ వద్దయు శిక్షణను పొందిరి. నజీర్ అహమ్మద్‌ఖాన్‌గారి గాత్ర సంగీతమును, సెప్టెంబర్ 2వ తేదీ రా॥ 9-30లకు వినవచ్చును.

మునావర్ అలీఖాన్ సంగీత విద్వాంసుల వంశమున జన్మించిరి. ఈయన ప్రసిద్ధ గాయకుడైన ఉస్తాద్ బడేగులాం అలీఖాన్‌గారి పుత్రుడు. ఉస్తాద్ అలీబక్ష్ గారి మనుమడు. ఈయనకు ఖయాల్, ఠుమ్రీ, ఆలాపనలయందు మిగుల ప్రావీణ్యత కలదు. మునావర్ అలీఖాన్‌గారి గాత్ర సంగీతమును, సెప్టెంబర్ 9 వ తేదీ రా॥ 9 30 లకు వినవచ్చును.

స్వప్నములు మనవారి విశ్వాసము

(ప్రసంగం)

స్వప్నములు మనకేల వచ్చుచున్నవని పాశ్చాత్య శాస్త్రవేత్తలు ఇప్పటికిని అనేక పరిశోధనలు చేయుచున్నారు. కాని దానికి సరైన కారణమును మాత్రము కనిపెట్టలేకున్నారు. అజీర్ణము, చెడు తలంపులు, వారి వారి మనోప్రవృత్తిని బట్టి స్వప్నములు వచ్చుచున్నవని మరికొందరి సిద్ధాంతము. జి. వాసుదేవశాస్త్రి "స్వప్నములు - మనవారి విశ్వాసము"ను గూర్చి సెప్టెంబర్ 8 వ తేదీ రా॥ 7.45 లకు హైదరాబాద్ కేంద్రమునుండి ప్రసంగించెదరు.

ముడుపు చెల్లించనిదే పని జరుగదు

(ప్రసంగం)

దైవము వరమిచ్చెనను, పూజారి అడ్డు తగులనను సామెత ఒకటి కలదు. ప్రజలు సాధారణముగా తాము చేసిన పనికి ఫలితము నాశింతురు. కొందరికి ఆ ఫలమే ముడుపు చెల్లించినగాని, మన పని జరుగదు. కాని భగవద్గీత ఫలితము నాశింపక ప్రతిఒక్కరు తమ తమ విధులను నిర్వర్తించవలెనని చెప్పుచున్నది. ఆర్. కె. రామలింగారెడ్డి, ముడుపులు చెల్లించుట, పుచ్చుకొనుటను గూర్చి, హైదరాబాద్ కేంద్రమునుండి సెప్టెంబర్ 10 వ తేదీ రా॥ 7.45 లకు ప్రసంగించెదరు.

కొండా వెంకటప్పయ్య పంతులు

(ప్రసంగం)

దేశస్వాతంత్ర్యముకై పాటుపడిన వారిలో శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులు ముఖ్యులు. ఆంధ్రదేశములో గొప్ప దేశభక్తునిగా పేరుగాంచినారు. ఈయన జీవితమును గూర్చి కె. నారాయణరావు విశ్వవిద్యాలయాల కార్యక్రమములో సెప్టెంబర్ 4 వ తేదీ రా॥ 8.00 లకు, హైదరాబాద్ కేంద్రమునుండి ప్రసంగించెదరు. ఇందులోనే [illegible] గూర్చి కె. వి. ఎస్. శాస్త్రి ప్రసంగించెదరు.

నందనా ఫిలింస్‌వారి "సాక్షి"

నిర్మాతలు: సురేష్‌కుమార్ శేషగిరిరావు

దర్శకత్వం: బాపు

కథ, మాటలు: ముళ్లపూడి వెంకటరమణ

సంగీతం: కె. వి. మహదేవన్

పాటలు: ఆరుద్ర

నటీనటులు: కృష్ణ, విజయనిర్మల, విజయలలిత, జగ్గారావు, [illegible], రాజబాబు ఆర్. రంగారావు.

"సాక్షి" సంక్షిప్త శబ్దచిత్రం ఆకాశవాణి మద్రాసు కేంద్రమునుండి 1967 సెప్టెంబర్ 10 వ తేదీ మధ్యాహ్నం 2.0 గంటలకు ప్రసారమవుతుంది.

ప్రసార విశేషములు

ఎస్. వి. ఆర్. పిక్చర్స్‌వారి

"చదరంగం"

రేడియో సంక్షిప్త శబ్ద చిత్రం

నిర్మాతలు: బడేటి సత్యనారాయణ
పుట్టా వెంకట్రావు

దర్శకత్వం: ఎస్. వి. రంగారావు

కథ, సంభాషణలు డి. వి. నరసరాజు

పాటలు: దాశరథి

సంగీతం: టి. వి. రాజు

నటీనటవర్గం: ఎస్. వి. రంగారావు, హరనాథ్, చలపతిరెడ్డి, ధూళిపాళ, రామకృష్ణ, రాజబాబు, జమున, అంజలీదేవి, సూర్యకాంతం, రమాప్రభ మున్నగువారు.

జీవితం ఒక చదరంగం ఎత్తులు, పైయెత్తులు, మోసాలు కుట్రలు నీతితో నిండినదే మానవ జీవితం. పరమేశం ఆస్తిపాస్తులు పుష్కలంగా వున్న వ్యక్తి, నీతి నియమాలకు మారుపేరు అతను. చిత్తశుద్ధితో కొన్ని లక్ష్యాలను దృష్టిలో వుంచుకొని జీవితాన్ని ఉన్నతపథంలో నడుపుకొంటూ వస్తున్న వ్యక్తి అతను.

పరమేశానికి పరంధామయ్య అనే తమ్ముడున్నాడు. మనిషి స్వతహాగా మంచివాడేగాని భార్యావిధేయుడు అతని భార్య పంకజం కుమార్తె సుందరి, మొదటి భార్య కొడుకు చంద్రం వీళ్ళందరి పనీ దర్జాగా బ్రతకటం. దానికోసం చేసిన అప్పులు తీర్చలేక పరంధామయ్య యిల్లు విడిచి పారిపోతాడు ఈ సంసార భారమంతా పరమేశం నెత్తిమీద పడింది.

పరమేశానికి మరణించిన మరో తమ్ముని కూతురు సీత, తల్లీ తండ్రీ లేనీ అయి పరమేశం ఆమెను ఎంతో అప్యాయంగా పెంచాడు. పరంధామయ్య కుటుంబం పరమేశం యింటికి రావటంతో అక్కడి వాతావరణమే మారిపోయింది. పంకజమ్మా పిల్లలూ ఆ ఆస్తిని దక్కించుకోడానికి ఎత్తులు వెయ్యడం ప్రారంభించారు. తమ యెత్తులకు అమాయకురాలైన సీతను పావుగా వాడుకున్నారు అన్నెం పున్నెం యెరుగని సీత పరమేశం అనుమానానికీ ఆగ్రహానికీ గురి అయింది. తను ప్రాణసమానంగా పెంచుకున్న సీత తనను ధిక్కరించి కష్టాలను కొనితెచ్చుకొని బయటికి వెళ్ళిపోయింది ఈ వింత పరిస్థితుల్లో తనకు నిజమైన ఆత్మీయులెవరో తెలుసుకోవటం అతని కొక సమస్యగా పరిణమించింది. చదరంగం ఆటలో ప్రజ్ఞాపాటవాలు గల పరమేశం ఒక్క చక్కని ఎత్తుతో అందరి ఆట కట్టించాడు, ఇది కథ.

ఈ సంక్షిప్త శబ్దచిత్రం ఆకాశవాణి హైదరాబాద్ విజయవాడ కేంద్రాలను 8 వ తేదీ సెప్టెంబర్ 1967 న 8.00 గం. లకు వినవచ్చు.

కథానిక రచన ఇతివృత్తము

(ప్రసంగం)

ఒక కథానికయొక్క ఇతివృత్తము రచయిత యొక్క రచనా సామర్థ్యముపై నాధారపడి యుండును. ప్రతి కొన్ని సమయములలో ఒక విధమయిన రచనలనే ఇష్టపడుదురని రచయిత ఆవిధముగా వ్రాయకూడదు. రచయిత తన స్వంత రచనా విధానములనే అవలంబించవలెను అందును తనకు బాగుగా తెలియని వాటిని గురించి వ్రాయకూడదు. అపుడే అతని రచనా సౌందర్యము ప్రజలకు బోధపడును. "కథానిక రచన-ఇతివృత్తము" అను విషయంపై వి. ఎస్. వి. దీక్షితులు, సాహిత్యసంచిక కార్యక్రమంలో, సెప్టెంబర్ 15 వ తేదీ రా॥ 9.30 హైదరాబాద్ కేంద్ర నుండి ప్రసంగించెదరు, ఇందులోనే ఆర్. భరద్వాజగారి కథానిక, కె. వి. ఎన్. శాస్త్రిగారి పద్యపఠనమునుగూడ వినవచ్చును.

ఉజ్జీ లేని ఒజ్జ

(ప్రసంగం)

సెప్టెంబర్ 5 వ తేదీ మనచరిత్రలోనే ఒక పవిత్రమైన దినము. ఆదినముననే డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినము ఆయన జన్మదినోత్సవమును ఉపాధ్యాయుల దినోత్సవముగా దేశమంతటా పరిగణించుచున్నారు. ఆ దినమున "ఉజ్జీ లేని ఒజ్జ—డా॥ రాధాకృష్ణన్" అను విషయంపై ప్రసంగమును, హైదరాబాద్, విజయవాడ కేంద్రములనుండి మధ్యాహ్నం 11.45 లకు ఉన్నతపాఠశాలల కార్యక్రమములో వినవచ్చును.

గణపతి

(రూపకం)

ప్రతి ఒక్కరును తాము చేయు పను లన్నియు విఘ్నము కలుగకుండ నుండవలయునని మొదట శ్రీ వినాయకునకే పూజలను చేయుదురు; వినాయకుడు మన కార్యములన్నియు శుభముగ జరిగియునట్లు చేయును. సి. హెచ్. భాస్కరరావు రచించి, సమర్పించుచున్న "గణపతి" అను రూపకమును వినాయక చతుర్థి సందర్భమున సెప్టెంబర్ 6-వ తేదీ ఉన్నత పాఠశాలల కార్యక్రమములో మ॥ 11.45 లకు, హైదరాబాద్ కేంద్రము నుండి వినవచ్చును.

విశ్వవిద్యాలయ సమస్యలు

(ప్రసంగం)

కళాశాలలో బోధకభాష మాతృభాషలో నుండవలెనా లేక ఆంగ్లభాషలో నుండవలెనా అను సమస్య ప్రతిఒక్కరిని వేధించుచున్నది. "విశ్వవిద్యాలయ సమస్యలు - కళాశాలలో బోధకభాష" అను విషయంపై టి. ఎస్. సుబ్రహ్మణ్యం, సెప్టెంబర్ 12 వ తేదీ రా॥ 8.15 లకు విజయవాడ కేంద్ర నుండి ప్రసంగించెదరు.

తెలుగు సంస్థానాలు సాహిత్య పోషణ

(ప్రసంగం)

పూర్వకాలమున రాజులు, జమీందారులు కొందరు తెలుగు సాహిత్యములను పోషించెడివారు. "తెలుగు సంస్థానాలు-సాహిత్యపోషణ"ను గూర్చి డా॥ తూమాటి దోణప్ప, "రసమయి" సాహిత్య కార్యక్రమములో సెప్టెంబర్ 4 వ తేదీ రా॥ 9.45 లకు, విజయవాడ కేంద్రంనుండి ప్రసంగించెదరు, ఈప్రసంగమును హైదరాబాద్, మద్రాస్, కడప, విశాఖపట్టణ కేంద్రాలనుండి కూడ వినవచ్చును.

విజయవాడ—బి
200 మీ (1500 కిలోసై)
వివిధభారతి (రిలే)

ప్రసారము I ఉ॥ 7.00 నుండి 9.30
" II 10.15 నుండి 12.30
" III " 2.00 నుండి 5.30
" IV సా॥ 6.30 నుండి రా॥ 10.40 వరకు

[ఆదివారం మాత్రం IV ప్రసారము రాత్రి 11 10 [illegible]]

([illegible])

మద్రాస్-బి

(వివిధ భారతి)

193.5 (1550 కిలో సై)

వారములో అన్ని రోజులు (శనివారం మినహా)

ఉ॥ 7-00 నుండి 8-30

10-15 నుండి 12-30

మ॥ 2-00 నుండి 5-00

సా॥ 6-30 నుండి 10-40

(శనివారములు మాత్రం రాత్రి 9-30 నుండి 11-15)

[వినోదాలు 48-వ పేజీలో]

హైదరాబాద్-బి

245.9 మీ (1220 కిలో సై)

వివిధభారతి (బి)

ఉ॥ 7-00 నుండి 8-30

10-15 నుండి 12-30

మ॥ 2-00 నుండి 5-00

సా॥ 6-30 నుండి 10-40

(శనివారములు మాత్రం రాత్రి 9-30 నుండి 11-15)

[వినోదాలు 48-వ పేజీలో]

తిరుచ్చి-బి

208.7 మీ (1430 కిలో సై)

వివిధభారతి (బి)

ఉ॥ 7-00 నుండి 8-30

10-15 నుండి 12-30

[illegible]

[illegible]

[illegible]

[illegible]

దేశరక్షణ: ప్రత్యేక వార్తా ప్రసారాలు

ప్రతిదినము ఉదయం 6-40 ప్రత్యేక వార్తా ప్రసారము

(ఢిల్లీ కేంద్రమునుండి ప్రసారమగు ఈ కార్యక్రమము మద్రాస్-బి, హైదరాబాద్ ఎ, విజయవాడ, తిరుచ్చి, బెంగుళూర్ కేంద్రములు రిలే చేస్తాయి.)

వారంలో శనివారము తప్ప మిగతా రోజులలో

ప్రతిరోజూ రా॥ 10-30 గంటలకు ప్రత్యేక వార్తా ప్రసారము

శనివారం రా॥ 11-00 ప్రత్యేక వార్తా ప్రసారము

ఢిల్లీ కేంద్రమునుండి ప్రసారమగు పై రెండు కార్యక్రమాలు హైదరాబాద్ ఎ, విజయవాడ, మద్రాస్ బి, తిరుచ్చి, బెంగుళూర్, త్రివేండ్రం, కేంద్రములు రిలే చేస్తాయి.

వివిధ భాషలలో వార్తా ప్రసారాలు

తెలుగు

ఉ॥ 7-00 నుండి 7-15 వరకు

మ॥ 1-50 నుండి 2-00 వరకు

సా॥ 7-00 నుండి 7-15 వరకు

హిందీ

ఉ॥ 6-35 నుండి 6-40 వరకు

ఉ॥ 8-15 నుండి 8-30 వరకు

ఉ॥ 10-50 నుండి 10-55 వరకు

మ॥ 1-40 నుండి 1-50 వరకు

మ॥ 3-35 నుండి 3-40 వరకు

సా॥ 6-05 నుండి 6-10 వరకు

రా॥ 8-15 నుండి 8-30 వరకు

రా॥ 10-35 నుండి 10-50 వరకు

(శనివారాలలో రా॥ 11-05 నుండి 11 10 వరకు)

ఆంగ్లం

ఉ॥ 6-40 నుండి 6-45 వరకు

ఉ॥ 8-00 నుండి 8-15 వరకు

ఉ॥ 10-55 నుండి 11-00 వరకు

మ॥ 1-30 నుండి 1-40 వరకు

మ॥ 3-30 నుండి 3-35 వరకు

సా॥ 6-00 నుండి 6-05 వరకు

రా॥ 9-00 నుండి 9-15 వరకు

రా॥ 10-00 నుండి 10-05 వరకు

[శనివారాలలో రా॥ 11-00 నుండి 11 05 వరకు]

తమిళం

[illegible]

[illegible]

[illegible]

శుక్రవారం సెప్టెంబర్ 1

శక 1889 భాద్ర 10

హైదరాబాదు-ఎ

[ఉ.4 మీ (740 కిలోసైకిల్స్)]
[89.42 మీ (3355 కిలోసైకిల్స్)
ఉ॥ 6.00 నుండి 7.45 వరకు]
[49.02 మీ (6120 కిలోసైకిల్స్)
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు]
[42.02 మీ (7140 కిలోసైకిల్స్)
మ॥ 11.45 నుండి 12.05 వరకు
మ॥ 12.30 నుండి సా॥ 2.30 వరకు]
[62.50 మీ (4800 కిలోసైకిల్స్)
సా॥ 5.30 నుండి 10.40 వరకు]

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమ వివరాలు
6.10 భక్తిరంజని
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 వార్త గోష్ఠి
6.55 వాతావరణం
7.00 తెలుగులో వార్తలు
7.15 గాంధీ మార్గము
7.40 వారాల సంగీతం
7.45 శాస్త్రీయ సంగీతం
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 జయా సారపరాజా, గాత్రం
చలమేల-దర్బార్-ఆది (వర్ణం)
విడులకు మ్రొక్కెద మాయా
మాళవ గౌళ (త్యాగరాజు)
రామనాదం-పంతువరాళి-
రూపకం (దీక్షితర్)
9.00 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11.45 ప్రాథమిక పాఠశాలలకు
(విజయవాడనుండి రిలే)
12.05 ప్రసార సమాప్తి

ప్రసారము III

12.30 కార్మికుల కార్యక్రమము
(విజయవాడనుండి రిలే)
1.00 వనితావాణి
(విజయవాడనుండి రిలే)
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 చిత్రసీమ
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన,
చిత్రసీమ

2.10 For the High Schools
English lesson for
Class VIII
presented by
the Central Institute of
English, Hyderabad
2.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30 స్థానిక ప్రకటనలు
5.35 లలిత సంగీతం,
శ్రీ: బాలసరస్వతీదేవి
5.50 పద్యపఠనం,
ఎస్. రాజన్న కవి
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ)
6.25 సాంఘిక ప్రకటనలు,
విశాఖ సంగీతం
6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి
ప్రత్యుత్తర వేదిక
భూగర్భనీరు-
క్రమ వినియోగము
సంభాషణ
ధరలు, వాతావరణము
7.00 తెలుగులో వార్తలు
7.15 తెలుగుపాట
7.30 విజయవాడవాణి
8.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 సాహిత్య నందిని,
సంస్కృత కార్యక్రమము.
నిత్యనూతన రామాయణము
పాత్రపోషణ
ప్రసంగం
శ్రీ వి. రామారావు
మాట్లాడు ఆనిరోజు
కథావిక
రచన: ఎస్. లింగమూర్తి
స్వీయ కవిత
శ్రీ. ఆంజనేయులు
10.00 జయా సారపరాజా, గాత్రం
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 హిందీలో వార్తలు
10.40 వాతావరణ సూచన,
జనగణమన, ప్రసార సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసైకిల్స్)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు
ఆదివారములు మాత్రము
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

232.6 మీ (1290 కిలోసైకిల్స్)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిల్స్)

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, శుభోదయం
ప్రసార విశేషాలు
6.10 భక్తిరంజని
(హైదరాబాద్‌నుండి రిలే)
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 బజారు ధరలు
6.55 విరామ సంగీతం
7.00 తెలుగులో వార్తలు
7.15 గాంధీ మార్గము
7.40 వి. శిరీష్ కుమారి: గాత్రం
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 హైదరాబాద్ వలె
9.15 ప్రసార సమాప్తి

ప్రసారము II

11.45 ఉన్నత పాఠశాలలకు
మన నదులు: గోదావరి
12.05 ప్రసార సమాప్తి

ప్రసారము III

12.30 కార్మికుల కార్యక్రమము
ఫిల్మ్ సంగీతం
వినోదాల వీరయ్య, బృందం
విశేషాలు

హైదరాబాద్-బి

ఉ॥ ప్రసారము I
283 మీ (1060 కిలోసైకిల్స్)

2.00 శంకర్‌రావు: వేణువు
2.10 ఉర్దూలో వార్తలు
2.30 ప్రాదేశిక సంగీతం
2.20 శాస్త్రీయ సంగీతం
3.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము II

8.00 ఎమ్. జి. రావు, సరస్వతి: వీణ
8.45 జానపద గేయాలు
9.00 హిందీలో కార్యక్రమము
9.15 ఉర్దూలో వార్తలు
9.30 ఉర్దూ కార్యక్రమము
10.00 జనగణమన,
ప్రసార సమాప్తి

హైదరాబాద్-సి

245.9 మీ (1220 కిలోసైకిల్స్)
వివిధభారతి (రిలే)
[వివరాలు 46-వ పేజీలో]

1.00 వనితావాణి
స్త్రీల కార్యక్రమము
పాట
గృహనిర్వహణలో శాస్త్ర
పరిజ్ఞానము
ప్రసంగం
పి. ఆదిలక్ష్మి
వార్తావళి, మంగళం
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన,
2.01 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం
2.10 For High Schools
(relay from Hyderabad)
2.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30 స్థానిక ప్రకటనలు
5.45 లలిత సంగీతం, పద్యపఠనం
(హైదరాబాద్‌నుండి రిలే)
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 వార్త వ్యాఖ్యానం
6.25 ప్రకటించబడును
6.30 పంట పొలాలు
ప్రశ్నలు-జవాబులు
గ్రామస్థుల రేడియో గోష్ఠి
ఈ నెలలో చేయవలసిన పనులు.
డెల్టాక్రింద తెలుగులక్రింద
ప్రసంగం
మార్కెట్టు ధరలు
వాతావరణ వివరాలు
7.00 తెలుగులో వార్తలు
7.15 తెలుగుపాట
7.30 మొహమ్మద్ ఖాశిం సాహెబ్:
క్లారినెట్
డి. పాండురంగరావు,
వయొలిన్
యెల్లా వెంకటేశ్వరరావు:
మృదంగం
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 సాహిత్యనందిని.
(హైదరాబాద్‌నుండి రిలే)
10.00 వి. శిరీష్ కుమారి: గాత్రం
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసైకిల్స్)
వివిధభారతి (రిలే)
[వివరాలు 46-వ పేజీలో]

† [illegible] * [illegible] ‡ [illegible]

శుక్రవారం సెప్టెంబర్ 1

శక 1889 భాద్ర 10

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసైకిల్స్)
ఉ॥ 6.00 నుండి 11.00 వరకు
మ॥ 11-55 నుండి 2-10 వరకు
సా॥ 5-30 నుండి రా॥ 12-00 వరకు
60.98 మీ (4920 కిలోసైకిల్స్)
ఉ॥ 6-30 నుండి 9-15 వరకు
41.90 మీ (7160 కిలోసైకిల్స్)
మ॥ 11-55 నుండి 2-10 వరకు
60.98 మీ (4920 కిలోసైకిల్స్)
సా॥ 6-45 నుండి రాత్రి 11-00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00* వందేమాతరం, మంగళవాద్యం
6-05 భక్తిరంజని
6-20 నేటి కార్యక్రమ వివరాలు, వాతావరణ సూచన
6-35 భక్తి గీతాలు
6 40 వివిధ సంగీతం†
6-45 సంగీతామృతం:
ఎమ్. ఎమ్. దండపాణిదేశికర్: గాత్రం
7-15 తమిళంలో వార్తలు
7-3 గాంధి అంజలి
7-35 వివిధ సంగీతం†
8.00 తిరుప్పాంబురం ఎన్. శివసుబ్రహ్మణ్య పిళ్ళై మరియు వెంకటరామ అయ్యర్: వయొలిన్
8-45 చిత్రగానం
9. 5 సుశీలా అచ్యుతరామన్ గాత్రం
10-30 మధురగీతం
10-55 ఆంగ్లములో వార్తలు
11.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11-55 ప్రాంతీయ వార్తలు
12.00* కార్మికుల కార్యక్రమము
12.30 Educational broadcasts
English lesson for
Standard VII
Conducted by
A. L. M. Russel
1.00 నాటక సంగీతం ... త్రయం
1.30 వాద్య గోష్ఠి
1.45 చిత్రగానం†
1.55 వాతావరణ సూచన
2.00 తమిళములో వార్తలు
2.10 Educational broadcasts
English lesson for
Standard VI
Conducted by
B. J. Carrol
2.41 ప్రసార సమాప్తి

ప్రసారము III

5-30* సంగీత పాఠము
5.45 మెల్లిసై:
దేవి తంగప్ప
పి. శ్రీనివాసన్
6.00 వివిధ సంగీతం
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 శ్రోతలు కోరిన పాటలు
6 45 టి. మణి: నాదస్వరం
7.15 తమిళములో వార్తలు
7-30 వ్యవసాయదారులకు (తిరుచ్చినుండి రిలే)
8.00 నాటిక (తమిళం)
8-30 ఈ మాసపు పాట:
ఎస్. జానకి
8.35 మెల్లిసై:
శీర్కాళి గోవిందరాజన్
8-45 వాద్యసంగీతం:
క్లారినెట్, వయొలిన్
9.00 ఆంగ్లములో వార్తలు
9-15 డి. కె. పట్టమ్మాళ్: గాత్రం
తిరుప్పారనగర్ వీరమణి: వయొలిన్
పాల్ఘాట్ టి. ఎస్. మణి అయ్యర్: మృదంగం
10-30 చిత్రగానం†
11 30 హిందుస్థాని సంగీతం
పండిట్ ఓంకార్‌నాథ్ ఠాకూర్
12-00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I

211.3 మీ (1420 కిలోసైకిల్స్)

6.00 మద్రాస్ ఎ రిలే
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీత సుమాంజలి
7.30 ... నాదస్వరం
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

(211.3 మీ (1420 కిలోసైకిల్స్)

11-55 మద్రాస్ ఎ రిలే
1.00 Johnny Dankworth and his orchestra†
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 నిలయవిద్వాంసులు
2 30 వివిధ సంగీతం
2.40 పౌరగోష్ఠి
రచన వ్యాఖ్యానము:
దాశరథి రచించిన ప్రసంగం
3.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

(211.3 మీ (1420 కిలోసైకిల్స్)
[సా॥ 5-30 నుండి 6-45 వరకు
60.98 మీటర్లపై కూడా]

5.30* Holiday in Scotland†
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 మద్రాస్ ఎ రిలే
6-...
వాతావరణ సూచన
స్థానిక ప్రకటనలు
వాణిజ్య వార్తలు
కార్యక్రమ వివరాలు
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 గానలహరి
7.30 గీతమాలిక
8.00 The Peacefulness of atomic energy
discussion
Dr. Glenn T. Seaborg
and Dr. H. N. Sethna
8 10 వివిధ సంగీతం
8.15 మధురగీతం
8.30 మద్రాస్ ఎ రిలే
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 Handel and Bach†
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన,
జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-సి

[illegible]
[illegible]
[illegible]

బెంగుళూరు

ప్రసారము I
491.8 మీ (610 కిలోసైకిల్స్)
భద్రావతి

6.30* వందేమాతరం, మంగళధ్వని
సుప్రభాత, వినాయక స్తుతి
వాతావరణసూచన
6-40 ఆంగ్లములో వార్తలు
6-45 కార్యక్రమ వివరాలు
6-50 గీతారాధన
7.10 వాద్య సంగీతం†
7.15 శాంతి స్మృతి
7.40 బజారు ధరలు
7.45 కన్నడంలో వార్తలు
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 వాద్య: నిలయవిద్వాంసులు
8.20 ... గాత్రం
8.40 బజారు ధరలు
8 55 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
(బెంగుళూర్ మాత్రమే)

12-20* వనితావిహార
1 00 ఎస్. డి. జోషి: గాత్రం
1 10 కన్నడములో వార్తలు
1.20 ఎస్. డి. జోషి: గాత్రం
1.30 ఆంగ్లములో వార్తలు
1 40 హిందీలో వార్తలు
1.50 ఎస్. డి. జోషి: గాత్రం
2.00 వాతావరణ సూచన
ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

3.00* ఉన్నత పాఠశాలలకు
3.30* ప్రసార సమాప్తి

ప్రసారము IV

5.30* కార్మికుల కార్యక్రమం
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 స్థానిక ప్రకటనలు
వాతావరణసూచన (ఆంగ్లం)
6.10 ... †
6.15 భక్తిగీతి†
6.25 జానపద గీతి†
6.35 ప్రదేశసమాచార
6.45 చిత్రగీతి†
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8.00 Western music
8.30 ...
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 సంగీత ...
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన,
జనగణమన, ప్రసార సమాప్తి

ఆదివారం సెప్టెంబర్ 2

శక 1888 శ్రావణ 1

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
(89.42 మీ (3355 కిలోసై)
ఉ॥ 6.00 నుండి 7.45 వరకు)
(49.02 మీ (6120 కిలోసై)
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు)
(42.02 మీ (7140 కిలోసై)
మ॥ 12.00 నుండి 4.00 వరకు)
(62.50 మీ (4800 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు)

ఉ॥ ప్రసారము I

6.00* వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమవివరణ
6.10 భక్తిరంజని
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తి ముక్తావళి
6.50 వాద్యగోష్ఠి
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీత శిక్షణ
7.30 కామాక్షి సుబ్రహ్మణ్యం: గాత్రం
7.45 సుగమ సంగీతం
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.20 విజయవాణి వది
9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము II

12.00* For Primary School Teachers
12.25 విరామ సంగీతం
12.30 కార్మికుల కార్యక్రమము
లీలావతి సీరియల్ నాటిక
రచన, సమర్పణ: నండూరి విఠల్
1.00 యువవాణి
(యువజనుల కార్యక్రమము)
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 చిత్రగీతాలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన, చిత్రగీతాలు
2.30 ఎస్. వి. హెచ్. సత్యనారాయణ
3.30 నాదస్వరం:
నాదస్వరం కలర్ నాదం
నాదస్వర ప్రదర్శనం
మర్యాద రామన్న నాటిక
3వ భాగం
ఈ పాట వినండి
మీ అభిమానం
4.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30* స్థానిక ప్రకటనలు
5.35 విజయవాడ నుండి
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ)
(హైదరాబాద్, కడప మాత్రమే)
6.25 ముఖ్య ప్రకటనలు,
విరామ సంగీతం
6.30 వ్యవసాయదారుల కార్యక్రమము
అముదపు పంట-మేలురకమైన సాగు పద్ధతులు ప్రసంగం
పచ్చిరొట్ట-ఉపయోగము సంభాషణ
ధరలు, వాతావరణము
7.00 తెలుగులో వార్తలు
7.15 తెలుగు పాట
7.30 విజ్ఞాన తరంగిణి
7.45 కైలాస ప్రయాణం నాటిక
రచన: ఎమ్. వెంకటేశ్వరరావు
8.00 సమీక్షలు
8.10 వాద్యగోష్ఠి
8.30 Radio News Reel
(relay from Delhi)
8.45 చిత్రగీతాలు
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము
నజీర్ అహమ్మద్ ఖాన్: గాత్రం
(ఢిల్లీనుండి రిలే)
11.00 ఆంగ్లములో వార్తలు
11.05 హిందీలో వార్తలు
11.10 వాతావరణ సూచన,
జనగణమన, ప్రసార సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసై)
సా॥ 5.30 నుండి 10.40 వరకు
ఆదివారము మాత్రము
సా॥ 5.30 నుండి 11.10

విశాఖపట్నం

333.6 మీ (9.30 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6.00* వందేమాతరం, కథోపకథనం
ప్రసార విశేషాలు
6.10 భక్తిరంజని:
శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం,
ప్రయాగ రంగదాస్ కీర్తనలు
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తి ముక్తావళి
6.50 మార్కెట్ ధరలు
6.55 విరామ సంగీతం
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీత శిక్షణ (కీర్తనలు)
7.30 పాలవెల్లి
పావళ్లాల కారంతి
ముద్దు పాట
కోటి దీపాలు
సీరియల్ కథానిక
1వ భాగం
చిలక పలుకులు
చిత్ర దాగా
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.20 వాద్య బృందం
9.00 ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)

మ॥ ప్రసారము II

2.00 చిత్రగీతాలు
2.10 ఉర్దూలో వార్తలు
2.20 సుగమ సంగీత్
3.30 శ్యామలా దేవి: ఖయాల్
4.00* ప్రసార సమాప్తి

ప్రసారము III

8.00 శ్యామలా దేవి: ఖయాల్
9.00 ఘజల్: నాత్
9.15 ఉర్దూలో వార్తలు
9.30 ఉర్దూలో వార్తలు
10.00* జనగణమన,
ప్రసార సమాప్తి

హైదరాబాద్-సి

365.9 మీ (1220 కిలోసై)
వివిధభారతి (చూడు)
[ప్రసారాల 68-వ పేజీలో]

మ॥ ప్రసారము II

12.00* For Primary School Teachers
(relay from Hyderabad)
12.25 విరామ సంగీతం
12.30 కార్మికుల కార్యక్రమము
(హైదరాబాద్ నుండి రిలే)
1.00 యువవాణి
యువజనుల కార్యక్రమము
(హైదరాబాద్ నుండి రిలే)
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన,
ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30* స్థానిక ప్రకటనలు
5.35 అధ్యాత్మ రామాయణ కీర్తనలు
జె. శివశంకరశాస్త్రి
పద్యపఠనము
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 వాద్య బృందం
6.25 ప్రకటింపబడును
6.30 సంఘసేవలు
యువకర్షకుల అనుభవాలు
కదంబ కార్యక్రమము
మార్కెట్టు ధరలు
వాతావరణము
7.00 తెలుగులో వార్తలు
7.15 హైదరాబాద్ వది
7.30 విజ్ఞానతరంగిణి
(హైదరాబాద్ నుండి రిలే)
7.45 నాటిక
(హైదరాబాద్ నుండి రిలే)
8.00 కల్పలత -
శ్రోతలు కోరిన పాటలు?
8.30 Radio News Reel
(relay from Delhi)
8.45 లలిత సంగీతం
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము
నజీర్ అహమ్మద్ ఖాన్: గాత్రం
11.00 ఆంగ్లములో వార్తలు
11.05 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ-బి

300 మీ (1000 కిలోసై)
వివిధభారతి (చూడు)
[ప్రసారాల 68-వ పేజీలో]

ఆదివారం సెప్టెంబర్ 2

శక 1889 భాద్ర 11

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)
ఉ॥ 6.00 నుండి 11.00 వరకు
మ॥ 11.55 నుండి సా॥ 5.00 వరకు
60.98 మీ (4920 కిలోసై)
ఉ॥ 6.30 నుండి 9.15 వరకు
41.90 మీ (7160 కిలోసై)
మ॥ 11-55 నుండి 2.10 వరకు
మ॥ 3.30 నుండి సా॥ 5.00 వరకు
60.98 మీ (4920 కిలోసై)
సా॥ 6.45 నుండి రా॥ 11.00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00* వందేమాతరం, మంగళగానం
6.05 తుదిప్పాడల్‌గళ్
6.30 నేటి కార్యక్రమ వివరణ, వాతావరణ సూచన
6.35 అరుళ్ పాట్టు
6.40 విరామ సంగీతం
6.45 సంగీతామృతం: చిత్తూర్ సుబ్రహ్మణ్య పిళ్లై
7.15 తమిళములో వార్తలు
7.20 శ్రీ వెంకటేశ సుప్రభాతం ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి
8.30 ఎస్. మోహనరంగం: నాదస్వరం
9.00 నెల్లై: రాము, శారద, ఆర్. భార్గవి
9.15 వేదనాయకం పిళ్లై కృతులు: టి. వి. వెంకటరామన్
9.45 సుగంధా రామన్: గాత్రం
10.15 సంగీతమంజరి
10.30 మధుర గీతం
10.55 ఇంగ్లీషులో వార్తలు
11.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11.30* For primary school teachers
11.55 ప్రాంతీయ సెయిదిగళ్
12.00 సుగంధా రామన్: గాత్రం
12.30 టి. ఆర్. వి. రాఘవులు: క్లారినెట్
1.10 ఎస్. రుక్మిణి: గాత్రం
1.30 వాద్యగోష్ఠి
1.45 చిత్రగానం
1.55 వాతావరణ సూచన
2.00 తమిళములో వార్తలు
2.10 ప్రసార సమాప్తి

ప్రసారము III

3.30 For Children conducted by Uncle Handel
4.10 ముత్తుక్కువియల్
5.00 టి. ఆర్. వి. రాఘవులు: క్లారినెట్
5.30 కార్మికుల కార్యక్రమము
6.00 విరామ సంగీతం
6.05 ప్రాంతీయ సెయిదిగళ్
6.15 చిత్రగానం
6.45 ఎస్. రుక్మిణి: గాత్రం
7.15 తమిళములో వార్తలు
7.30 వ్యవసాయదారులకు (తిరుచ్చినుండి రిలే)
8.00 పసుపట్ట ఉల్లం నాటిక రచన: వి. లక్ష్మీనరసింహన్
9.00 ఇంగ్లీషులో వార్తలు
9.15 సంస్కృత కార్యక్రమము: సంస్కృత పద్యములపై ప్రసంగం (తమిళం)
9.30 అఖిలభారత సంగీత కార్యక్రమము నజీర్ అహమ్మద్‌ఖాన్: గాత్రం
11.00 వాద్య గోష్ఠి
11.30 సామాత్రి†
12.00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ ప్రసారము I

6.00 మద్రాస్ ఎ రిలే
6.40 ఇంగ్లీషులో వార్తలు
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీత మంజరి
7.30 మద్రాస్ ఎ రిలే
8.00 ఇంగ్లీషులో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

211.3 మీ (1420 కిలోసై)

11.55 మద్రాస్ ఎ రిలే
1.10 Delibes: Coppelia ballet music†
1.30 ఇంగ్లీషులో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

211.3 మీ 1420 కిలోసై

[సా॥ 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపై గూడా]

5.30* Listener's Choice†
6.00 ఇంగ్లీషులో వార్తలు
6.05 మద్రాస్ ఎ రిలే
6.15 విరామ సంగీతం
6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, కార్యక్రమ వివరణ
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 చిత్రగానం†
7.30 గీతమాలిక
8.00 Science review
8.5 ప్రసంగం (హిందీ) ఎ. సి. కామాక్షిరావు
8.30 Radio News Reel (relay from Delhi)
8.45 వాద్యసంగీతం: వయొలిన్ త్రయం
9.00 ఇంగ్లీషులో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 Listener's Choice†
11.00 ఇంగ్లీషులో వార్తలు
11.05 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-సి

198.5 మీ (1510 కిలోసై)
[illegible]
[వివరాలు 49-వ పేజీలో]

బెంగుళూరు

ఉ॥ ప్రసారము I

491.8 మీ (610 కిలోసై)

6.30* వందేమాతరం, మంగళధ్వని, సుప్రభాతం, విచార దీప్తి
6.40 ఇంగ్లీషులో వార్తలు
6.45 కార్యక్రమ వివరణ
6.50 గీతారాధన
7.10 హెచ్. టి. రామస్వామి: గాత్రం
7.40 జానపద గీతలు
7.45 కన్నడములో వార్తలు
8.00 ఇంగ్లీషులో వార్తలు
8.15 ఎస్. బి. కేశవమూర్తి: గాత్రం
8.30 హొంబెళకు
8.35 వాద్యమేళ†
8.40 జానపద గీతలు
8.50 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12.30* హెచ్. టి. రామస్వామి: గాత్రం
1.00 పి. ఆర్. భగవత్: గాత్రం
1.10 కన్నడములో వార్తలు
1.20 పి. ఆర్. భగవత్: గాత్రం
1.30 ఇంగ్లీషులో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 పి. ఆర్. భగవత్: గాత్రం
2.00 వాతావరణ సూచన. For primary school teachers
2.25 For Children
2.55* ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III (బెంగుళూరు, భద్రావతి)

5.30* బాలజగత్
6.00 ఇంగ్లీషులో వార్తలు
6.05 స్థానిక ప్రకటనలు వాతావరణ సూచన (ఇంగ్లీషు)
6.10 నెలప్పు†
6.15 ఉర్దూలో పాటలు
6.25 గీతసుధ
6.35 ప్రదేశ సమాచార
6.45 చిత్రగీతె†
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8.00 చిత్రగీతె†
8.10 తరంగతరంగ
8.30 ఢిల్లీనుండి రిలే
8.45 ప్రాదేశిక సంగీత†
9.00 ఇంగ్లీషులో వార్తలు
9.15 Recent and readable: Book review by Dr. Mohammed Ghani
9.30 ఢిల్లీనుండి రిలే
11.00 ఇంగ్లీషులో వార్తలు
11.05 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

ఆదివారం సెప్టెంబర్ 3

శక 1889 భాద్ర 12

హైదరాబాద్-సి

405.4 మీ (740 కిలోసై)
[89.42 మీ (3355 కిలోసై)
ఉ॥ 6.00 నుండి 7-45 వరకు]
[49.02 మీ (6120 కిలోసై)
ఉ॥ 8.00 నుండి 9.30 వరకు]
[42.02 మీ (7140 కిలోసై)
మ॥ 12-30 నుండి 4- 5 వరకు]
[62.50 మీ (4800 కిలోసై)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు]

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమ వివరణ
6.10 [illegible]
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 [illegible]
6.50 [illegible]
7.00 [illegible] వార్తలు
7.15 భక్తిరంజని
7.30 [illegible] (విజయవాడనుండి రిలే)
7.45 సుగమ సంగీత్
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 ఎస్. గోపాలరత్నం: గాత్రం
జానకీరమణ-శుద్ధసీమంతిని అది (త్యాగరాజ)
సుగుణములే-చక్రవాకం రూపకం (త్యాగరాజ)
అనుదినము వేగడ రూపకం (రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్)
శ్లోకం-రాగమాలిక
అప్పుడుడుకు-శమాన్ ఆది (జావళి)
9.00 [illegible], ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12.30 కార్మికుల కార్యక్రమము
1.00 [illegible]
శ్రోతలుకోరినపాట,
[illegible]
వయోలిన్ మాస్టరు
సీరియల్ రూపకం
రచన: [illegible]
[illegible] గోష్ఠి
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 [illegible]
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన,
లలిత సంగీతం
రాజేశ్వరరావు, రత్నం
ఎమ్. చిత్తరంజన్

4.15 [illegible]
పిల్లల పాట
టామ్‌సాయర్ నాటిక 1వ భాగం
రచన: విశ్వభవి విజ్ఞాన కేంద్రం
బాలవాణి
[illegible]
3.00 [illegible]
సంక్షిప్త శబ్ద చిత్రం
సమర్పణ: ఎస్. వి. ఆర్. పిలిప్స్
నిర్వహణ: [illegible] పురుషోత్తం
4. 5 [illegible]

సా॥

5.30 [illegible]
5.35 [illegible]
[illegible]
6.05 ప్రాంతీయ వార్తలు
60.98 మీ (4920 కిలోసై)
సా॥ 6-45 నుండి రా॥ 11-00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00 [illegible] సుప్రభాతం, మంగళగానం
6.05 [illegible]
6.20 [illegible] కార్యక్రమ వివరణ, [illegible] సూచన
6.25 [illegible]
6.40 వివిధ సంగీతం
6.45 సంకీర్తనామృతం: వాసా కృష్ణమూర్తి: వీణ
7 15 తమిళములో వార్తలు
7.30 రాగం, తానం, పల్లవి: టి. ఎమ్. త్యాగరాజన్: గాత్రం
8 15 [illegible]
8.20 మరికొన్ని
8.30 ఆర్. వతన: గాత్రం
9.00 గీతమంజరి
9.15 కె. రామచంద్రన్: గాత్రం
9.45 [illegible] †
[illegible].15 తిరుప్పావై: పాశురములు: ప్రసంగం ఎ. ఎల్. శ్రీనివాసన్
0.30 మధురగీతం
0.55 ఆంగ్లములో వార్తలు
1.00 ప్రసార సమాప్తి

ప్రసారము II

1.55 ప్రాంతీయ వార్తలు
1.00 కార్మికుల కార్యక్రమము (తిరుచ్చినుండి రిలే)
1.30 [illegible] (తమిళం)
1.00 వి. రామచంద్రన్: గాత్రం
1.20 [illegible]
1.45 చిత్రగానం
1.55 [illegible]
2.00 తమిళములో వార్తలు
2.10 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30 సంగీత మంజరి
5.45 నాటకం (తమిళం) (తిరుచ్చినుండి రిలే)
6.00 వివిధ సంగీతం
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 చిత్రగానం
6-45 ఆర్. వతన: గాత్రం
7.15 తమిళంలో వార్తలు
7.30 [illegible] (తిరుచ్చినుండి రిలే)
8.00 వళతి విజయలక్ష్మి: గాత్రం
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 వానొలి మన్రం
9.30 అఖిలభారత రూపక కార్యక్రమము హెవి ఇంజనీరింగ్ కార్పొరేషన్, రాంచి (తమిళం)
10.30 చిత్రగానం†
11.00 The Spinners† Magnificent moments from the Movies†
12.00 [illegible], ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కిలోసై)

6.00 మద్రాస్ ఎ రిలే
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీత మంజరి
7.30 వాద్య సంగీతం: [illegible]
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కిలోసై)

[illegible].55 మద్రాస్ ఎ రిలే
1.00 Dixieland at Carnegie Hall†
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 మహిళామండలి స్త్రీల కార్యక్రమము పెరిగే ధరలను అరికట్టే విధానమే పొదుపు ప్రసంగం పి. శిరోమణి
కుటుంబ నియంత్రణ: మానసిక పరిశోధనము ప్రసంగం
2.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కిలోసై)
[సా॥ 5-30 నుండి 6-45 వరకు 60.98 మీటర్లపైగూడా]

5.30 Frank: Symphonic poems†
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 మద్రాస్ ఎ రిలే
6.15 వివిధ సంగీతం
6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు, కార్యక్రమ వివరణ
6.45 మద్రాస్ ఎ రిలే
7.00 తెలుగులో వార్తలు
7.15 వాద్య సంగీతం: [illegible]
7.30 గీతమాలిక
8.00 U. N. Speaks
8.15 [illegible]
8.3 Radio News Reel (relay from Delhi)
8.45 వాద్య సంగీతం: [illegible]
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 మద్రాస్ ఎ రిలే
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన, [illegible], ప్రసార సమాప్తి

మద్రాస్-సి

[illegible] మీ (1580 కిలోసై)
[illegible] (బి)
[illegible]

బెంగుళూరు

ఉ॥ ప్రసారము I

6.30 సంకేతనాదం, మంగళధ్వని,
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 కార్యక్రమ వివరణ
6.50 గీతారాధన
7.10 ఎన్ సి. బెలూరయ్య: నాదస్వరం
7.40 [illegible]
7.45 కన్నడములో వార్తలు
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 చిత్రగీతాలు†
8.40 [illegible]
8.50 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
(బెంగుళూరు మాత్రమే)

12-30 ఎన్. సి. బెలూరయ్య: నాదస్వరం
1.00 అతిర సంగీతం†
1.10 కన్నడములో వార్తలు
1.20 కన్నడంలో పాటలు
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 కావ్యవాచన: గౌరమ్మ నాగరాజ్
[illegible] వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

[illegible] ప్రసారము III

3.00 ఉన్నత పాఠశాలలకు
3.30 ప్రసార సమాప్తి

ప్రసారము IV

5.30 కార్మికుల కార్యక్రమము
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 స్థానిక ప్రకటనలు వాతావరణ సూచన (ఆంగ్లం)
6.10 వరోద్†
6.15 [illegible]
6.35 కావ్యవాచన: గౌరమ్మ నాగరాజ్
6.35 ప్రసార సమాప్తి [illegible]
6.45 చిత్రగీతాలు†
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8 00 కావ్యధార కె. ఎస్. నరసింహస్వామి
8.10 [illegible]†
8.30 ఢిల్లీనుండి రిలే
8.40 వాద్యగోష్ఠి†
8.45 [illegible]†
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 వాద్య సంగీతం
9.30 అఖిలభారత రూపక కార్యక్రమము (కన్నడం)
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన [illegible], ప్రసార సమాప్తి

శుక్రవారం సెప్టెంబర్ 15

శక 1889 భాద్ర 24

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్ళు)
[89.42 మీ (3355 కిలోసైకిళ్ళు)
ఉ॥ 6.00 నుండి 7.45 వరకు]
[49.02 మీ (6120 కిలోసైకిళ్ళు)
ఉ॥ 8.00 నుండి 9.00 వరకు]
[42.02 మీ (7140 కిలోసైకిళ్ళు)
మ॥ 11.45 నుండి 12.05 వరకు]
మ॥ 12 30 నుండి 2.30 వరకు
[62.50 మీ (4800 కిలోసైకిళ్ళు)
సా॥ 5.30 నుండి 10.40 వరకు]

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళధ్వని కార్యక్రమ వివరము
6.10 భక్తిరంజని
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 హాస్య గోష్ఠి
6.55 హితవచనం
7.00 తెలుగులో వార్తలు
7.15 గాంధీమార్గము
7.40 వినోద సంగీతం
7.45 శాస్త్రీయ సంగీతం
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 పురందరదాస్ కీర్తనలు: టి. టి. సీత
9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12.30 కార్మికుల కార్యక్రమము (విజయవాడనుండి రిలే)
1.00 సినిమా పాటలు (విజయవాడనుండి రిలే)
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 చిత్రగీతాలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన, చిత్రగీతాలు
2.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30 స్థానిక ప్రకటనలు
5.35 లలిత సంగీతం: కె. శాంత, జె. శారద, వై. శారదాదేవి, కె. రమాకాంత్
5.50 సత్యపథము: పుల్లాది సూర్యనారాయణ
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) [హైదరాబాద్, కడపలు మాత్రమే]
6.25 ముఖ్య ప్రకటనలు, వినోద సంగీతం
6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, ప్రశ్నోత్తర వేదిక, క్రిమికీటకాల బారినుండి తీసుకోవలసిన జాగ్రత్తలు, సంభాషణ, ధరలు, వాతావరణము
7.00 తెలుగులో వార్తలు
7.15 తెలుగుపాట (విజయవాడనుండి రిలే)
7.30 విజయవాడనుండి
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 సాహిత్యసంచిక: కథానిక రచన-అభివృద్ధి క్రమము ప్రసంగం: పి. ఎస్. పి. దీక్షితులు; కథానిక రచన: అర్. భరద్వాజ; స్వీయకవిత: కె. వి. ఎస్. శాస్త్రి
10.00 స్వాతి తిరునాళ్ కీర్తనలు: టి. టి. సీత
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 హిందీలో వార్తలు
10.40 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

కడప

333.3 మీ (900 కిలోసైకిళ్ళు)
ఉ॥ 6.30 నుండి రా॥ 10.40 వరకు, ఆదివారములు మాత్రము
సా॥ 5.30 నుండి రా॥ 11.10 వరకు

విశాఖపట్నం

[illegible] మీ ([illegible] కిలోసైకిళ్ళు)
సా॥ 5.30 నుండి రా॥ 10.40 వరకు

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్ళు)

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, సూర్యోదయం, ప్రసార విశేషాలు
6.10 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే)
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 సూక్తిముక్తావళి
6.50 బజారు ధరలు
6.55 వినోద సంగీతం
7.00 తెలుగులో వార్తలు
7.15 గాంధీమార్గము
7.40 అరిపిరాల సత్యనారాయణ మూర్తి: వయొలిన్; మనసా ఎటు లోర్తునే-మలయ మారుతం-రూపక (త్యాగరాజు); మరచేవాడ-కేదార-అది- (త్యాగరాజు)
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 హిందీలో వార్తలు
8.30 హైదరాబాద్ రిలే
9.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

12.30 కార్మికుల కార్యక్రమము: ఫిల్మ్ సంగీతం, వినోదాల వీరయ్య రూపకం, సమర్పణ: ప్రయాగ, విశేషాలు

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసైకిళ్ళు)

ప్రసారము I

2.00 అక్కిశంకర్, సుశీలా స: జుండయ్యా, జానకి అయ్యర్
2.10 ఉర్దూలో వార్తలు
2.20 ప్రాదేశిక సంగీత
2.30 వివిధరాగ్
3.00 ప్రసార సమాప్తి

ప్రసారము III

8.00 బిస్మిల్లా ఖాన్: శహనాయ్, రవి శంకర్: సితార్
8.45 జానపదగేయాలు
9.00 హిందీలో కార్యక్రమము
9.15 ఉర్దూలో వార్తలు
9.30 ఉర్దూలో కార్యక్రమము
11.00 జనగణమన, ప్రసార సమాప్తి

హైదరాబాద్-సి

[illegible] మీ ([illegible] కిలోసైకిళ్ళు)
వివిధభారతి (రిలే)
[వివరాలు 43-వ పేజీలో]

1.00 పిల్లలపాట: స్త్రీల కార్యక్రమము: పాట, శతకపరిచయము, సోదాహరణ ప్రసంగం: జె. భక్తవత్సలశాస్త్రి
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30 స్థానిక ప్రకటనలు
5.35 లలిత సంగీతం, సత్యపథం (హైదరాబాద్ నుండి రిలే)
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 ప్రాంతీయ వార్తలు
6.15 వాద్య బృందం
6.25 ప్రకటనలు
6.30 పంటపొలాలు: గ్రామీణ రేడియోగోష్ఠి, ప్రశ్నలూ, జవాబులూ, గోష్ఠి సభ్యుల అనుభవవేదిక రూపకం, సమర్పణ: కె. వి. సుబ్బారావు
7.00 తెలుగులో వార్తలు
7.15 తెలుగుపాట
7.30 ఎమ్. ఎస్. బాల సుబ్రహ్మణ్య శర్మ: గాత్రం; ఎ. రామస్వామి: వయొలిన్; డి. రామమోహనరావు: మృదంగం; ఎ. గోపాలం: ఘటం
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 సాహిత్యసంచిక: సాహిత్య సంచికా కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే)
10.00 అరిపిరాల సత్యనారాయణ మూర్తి, వయొలిన్: మరకతవల్లి-కాంభోజి-అది (దీక్షితర్); ఎవరూరా-మోహనం-మిశ్రచాపు (త్యాగరాజు); వందేసదా పద్మనాభం-నవరస కన్నడ-(స్వాతితిరునాళ్)
11.00 ఆంగ్లములో వార్తలు
11.05 జనగణమన, ప్రసార సమాప్తి

విజయవాడ-బి

[illegible] మీ (1500 కిలోసైకిళ్ళు)
వివిధభారతి (రిలే)
[వివరాలు 43-వ పేజీలో]

శుక్రవారం సెప్టెంబర్ 15

శక 1889 భాద్ర 24

మద్రాస్-ఎ

416.7 మీ (720 కి॥సై)
ఉ॥ 6.00 నుండి 11.00 వరకు
మ॥ 11.55 నుండి 2.40 వరకు
సా॥ 5.30 నుండి రా॥ 12.00 వరకు
60.98 మీ (4920 కి॥సై)
ఉ॥ 6.30 నుండి 9.15 వరకు
41.90 మీ (7160 కి॥సై)
మ॥ 11.55 నుండి 2.40 వరకు
60.98 మీ 4920 కి॥సై)
సా॥ 6.45 నుండి రా॥ 11.00 వరకు

ఉ॥ ప్రసారము I

6.00 వందేమాతరం, మంగళగానం
6.05 [illegible]
6.20 నేటి కార్యక్రమాల వివరాలు, వాతావరణ సూచన
6.35 [illegible]
6.40 విరామ సంగీతం
6.45 సంగీతామృతం, రామనాధ కృష్ణన్: గాత్రం
7.15 తమిళములో వార్తలు
7.30 గాంధీ అంజలి
7.55 విరామసంగీతం†
8.00 చిత్తూర్ గోపాలకృష్ణన్: వయొలిన్
8.45 చిత్రగానం
9.15 పి. ఎస్. నారాయణస్వామి: గాత్రం
వి. గోవిందస్వామి నాయకర్: వయొలిన్
మద్రాస్ ఎ.కన్నన్: మృదంగం
10.30 మధుర గీతం
10.55 ఆంగ్లములో వార్తలు
11.00 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II

11.55 [illegible]
12.00 కార్మికుల కార్యక్రమము
12.30 Educational broadcasts English lesson for Standard VII Conducted by A. L. M. Russel
1.00 [illegible]
1.20 వాద్యగోష్ఠి
1.45 చిత్రగానం
1.55 వాతావరణ సూచన
2.00 తమిళములో వార్తలు
2.10 Educational broadcasts English lesson for Standard. VI Conducted by B. J. Carroll
2.40 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III

5.30 సంగీత పాఠము
5.45 మెల్లిసై: ఎల్. ఆర్. ఈశ్వరి, ఎస్. ఎస్. దండపాణి
6.00 విరామ సంగీతం
6.05 [illegible]
6.15 శ్రోతలు కోరినపాటలు†
6.45 టి. సింగారం: నాదస్వరం
7.15 తమిళములో వార్తలు
7.30 వ్యవసాయదారులకు (తిరుచ్చినుండి రిలే)
8.00 [illegible] నాటిక రచన: [illegible]
8.30 ఈ మాసపు పాట ఎస్. జానకి
8.35 మెల్లిసై, [illegible]
8.45 వాద్య సంగీతం: క్లారినెట్, వయొలిన్
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 సెమ్మంగుడి శ్రీనివాసఅయ్యర్: గాత్రం
10.30 చిత్రగానం†
11.00 హిందూస్థాని సంగీతం† అలి అక్బర్ ఖాన్: సరోద్
12.00 జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-బి

ఉ॥ ప్రసారము I
211.3 మీ (1420 కి॥సై)

6.00 మద్రాస్ ఎ వలె
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 మద్రాస్ ఎ వలె
7.00 తెలుగులో వార్తలు
7.15 సంగీత [illegible]
7.30 టి సింగారం: నాదస్వరం
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
211.3 మీ (1420 కి॥సై)
మ॥ 2.40 నుండి 3.00 వరకు
41.90 మీ (7160 కి॥సై)

11.55 మద్రాస్ ఎ వలె
1.00 Dolf Van Der Linden and his orchestra†
1.30 ఆంగ్లములో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 తెలుగులో వార్తలు
2.00 వాద్య సంగీతం†
2.30 విరామ సంగీతం
2.40 పాఠశాలలకు ప్రశ్నోత్తర కార్యక్రమము
3.00 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము III
211.3 మీ (1420 కి॥సై)
[సా॥ 5.30 నుండి 6.45 వరకు 60.98 మీటర్లపైగూడా)

5.30 Light classical variety†
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 మద్రాస్ ఎ వలె
6.15 విరామ సంగీతం
6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు కార్యక్రమ వివరాలు
6.45 మద్రాస్ ఎ వలె
7.00 తెలుగులో వార్తలు
7.15 గానలహరి
7.30 గీతమాలిక
8.00 The masses and their media: Impact of mass Communication talk by Prof. R. Bhaskaran
8.10 విరామ సంగీతం
8.15 మధురగీతం
8.30 మద్రాస్ ఎ వలె
9.00 ఆంగ్లములో వార్తలు
9.15 ఢిల్లీనుండి రిలే
9.30 Mozart and Dvorak†
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

మద్రాస్-సి

198.5 మీ (1550 కి॥సై)
వివిధభారతి (సి)
[వివరాలు 48-వ పేజీలో]

బెంగుళూరు

ఉ॥ ప్రసారము I
491.8 మీ (610 కి॥సై)

భద్రావతి: 375 మీ (800 కి॥సై)

6.30 వందేమాతరం, మంగళధ్వని, సుప్రభాతం, [illegible], వాతావరణ సూచన
6.40 ఆంగ్లములో వార్తలు
6.45 కార్యక్రమ వివరాలు
6.50 గీతారాధన
7.10 వాద్యసంగీతం†
7.15 గాంధీస్మృతి
7.40 బజారు ధరలు
7.45 కన్నడములో వార్తలు
8.00 ఆంగ్లములో వార్తలు
8.15 బాలవాద్యకచేరి: నిలయవిద్వాంసులు
8.30 రవీంద్ర గీతె
8.40 బజారు ధరలు
8.50 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము II
(బెంగుళూరు మాత్రము)

12.30 వనితావిహార
1.00 సరోజా శ్రీశైలం: గాత్రం
1.10 కన్నడములో వార్తలు
1.20 సరోజా శ్రీశైలం: గాత్రం
1.30 ఆంగ్లంలో వార్తలు
1.40 హిందీలో వార్తలు
1.50 సరోజా శ్రీశైలం: గాత్రం
2.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

ప్రసారము III
(బెంగుళూరు, భద్రావతి)

3.00 ఉన్నత పాఠశాలలకు
3.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV

5.30 కార్మికుల కార్యక్రమము
6.00 ఆంగ్లములో వార్తలు
6.05 స్థానిక ప్రకటనలు వాతావరణ సూచన (ఆంగ్లం)
6.10 వయొలిన్†
6.15 భక్తిగీతె†
6.25 జానపదగీతె
6.35 ప్రదేశ సమాచార
6.45 చిత్రగీతె†
7.00 గ్రామస్థులకు
7.45 కన్నడములో వార్తలు
8.00 Western music
8.30 ప్రకటింపబడును
9.00 ఆంగ్లములో వార్తలు
9.05 టి. ఆర్. మహాలింగం: వేణువు
10.30 ఆంగ్లములో వార్తలు
10.35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి

ప్రసంగములు

హైదరాబాద్

సెప్టెంబర్ 1 శు॥ రా॥ 9.30 నిర్వచనోత్తర రామాయణము పాత్ర పోషణ
ప్రసంగం
డా॥ బి. రామరాజు

3 ఆ॥ రా॥ 7.45 స్వప్నములు: మనవారి విశ్వాసము
ప్రసంగం
జి. వాసుదేవశాస్త్రి

,, 10 ఆ॥ రా॥ 7.45 ముడుపు చెల్లించని పని జరగదు
ప్రసంగం
ఆర్. కె. రామలింగారెడ్డి

,, 11 సో॥ రా॥ 9.45 నా సాహిత్య సాధన
ప్రసంగం
ప్రొ॥ రాయప్రోలు సుబ్బారావు

విజయవాడ

సెప్టెంబర్ 1 శు॥ మ॥ 1.00 గృహనిర్వహణలో శాస్త్రపరిజ్ఞానం
ప్రసంగం
పి. ఆదిలక్ష్మి

,, 4 సో॥ రా॥ 9.45 తెలుగు సంస్థానాలు— సాహిత్యపోషణ
ప్రసంగం
డా॥ తూమాటి దోణప్ప

,, 6 బు॥ రా॥ 7.30 ఇదీ ఒక విద్యే—అబద్ధాలాడడం
ప్రసంగం
కె. పి. వెంకటరావు

మద్రాస్

సెప్టెంబర్ 1 శు॥ మ॥ 2.40 శతకవాఙ్మయము: దాశరధి శతకం
ప్రసంగం

,, 5 మం॥ రా॥ 7.45 హింస: గాంధీ, నెహ్రూల అభిమత
ప్రసంగం
పి. మల్లికార్జునరావు

,, 7 గు॥ మ॥ 2.10 మన పండుగలు: వినాయక చతుర్థి
ప్రసంగం
టి. జి. హైమవతి

,, 8 శు॥ మ॥ 2.40 గుప్తరాజుల స్వర్ణయుగము
ప్రసంగం
వి. రాధాకృష్ణ

నాటికలు, రూపకములు

హైదరాబాద్

సెప్టెంబర్ 2 శ॥ రా॥ 7.45 రైలు ప్రయాణం నాటిక
రచన: ఎమ్. వెంకటేశ్వరరావు

,, 3 ఆ॥ మ॥ 3.00 వదరంగం
సంక్షిప్త శబ్ద చిత్రం
సమర్పణ: ఎస్. వి. ఆర్. ఫిలిమ్స్
నిర్వహణ: హరిశివ పురుషోత్తం

,, 7 గు॥ మ॥ 12.30 ప్రసన్నవదనం రూపకం
రచన: పి. విశ్వనాధం

విజయవాడ

సెప్టెంబర్ 8 శు॥ మ॥ 1.00 పక్కింటి మామ్మ నాటిక
రచన: ఎమ్. రామకోటి

,, 9 శ॥ రా॥ 7.45 బరువు గుండెలు నాటిక
రచన: పి. రామమోహనరావు

,, 10 ఆ॥ మ॥ 12.30 కనువిప్పు నాటిక
రచన: ఎన్. వి. సుబ్బారావు

,, 13 బు॥ మ॥ 12.30 అమరత్యాగి నాటిక
రచన: ఎమ్. శ్రీనివాసులు

మద్రాస్

సెప్టెంబర్ 3 ఆ॥ మ॥ 2.00 అంతులేని గౌరవము నాటిక
రచన: స్థానం నరసింహారావు

,, 6 బు॥ రా॥ 8.00 మమత నాటిక
రచన: పి. వేణుగోపాలరావు

,, 10 ఆ॥ మ॥ 2.10 సాక్షి
సంక్షిప్త శబ్ద చిత్రం
సమర్పణ: చందనా ఫిలిమ్స్

,, 11 సో॥ రా॥ 9.30 జీవన గానం సంగీత నాటిక
రచన: డా॥ పి. సత్యనారాయణ

సంగీత కచేరీలు

హైదరాబాద్

సెప్టెంబర్ 3 ఆ॥ ఉ॥ 8-30 ఎస్. గోపాలరత్నం: గాత్రం

,, 8 శు॥ రా॥ 7-30 నేతి శ్రీరామశర్మ: గాత్రం
పి. కుప్పుస్వామి: వయొలిన్
ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం

,, 9 శ॥ మ॥ 2-30 ఆర్. కె శ్రీకంఠన్: గాత్రం

,, 14 గు॥ రా॥ 7-45 రాగం, తానం, పల్లవి:
వి. ఎస్. అనంతరావు: వీణ
ఎ. వెంకటేశ్వరరావు: మృదంగం

విజయవాడ

సెప్టెంబర్ 1 శు॥ రా॥ 7 30 మొహమ్మద్ ఖాశిం సాహెబ్: క్లారినెట్
డి. పాండురంగ రావు: వయొలిన్
యెల్లా వెంకటేశ్వరరావు: మృదంగం

,, 7 గు॥ రా॥ 7-45 రాగం, తానం పల్లవి:
కోటిపల్లి ప్రకాశరావు: వయొలిన్
కె. హనుమంతరావు: మృదంగం

,, 15 శు రా॥ 7 30 ఎమ్ ఎస్ బాలసుబ్రహ్మణ్య శర్మ
ఎ రామస్వామి: వయొలిన్
డి రామమోహనరావు: మృదంగం
ఎ గోపాలం: ఘటం

మద్రాస్

సెప్టెంబర్ 1 శు రా. 9-5 డి. కె పట్టమ్మాళ్ గాత్రం
తిరుప్పార్కడల్ వీరరాఘవన్: వయొలిన్
పాల్ఘాట్ టి ఎస్. మణి అయ్యర్: మృదంగం

,, 2 శ॥ ఉ॥ 8.00 ఎస్. మోహనరంగం: నాదస్వరం

,, 3 ఆ॥ ఉ॥ 8 15 సేలం ఎస్. జయలక్ష్మి: గాత్రం
వి ఎల్. వేదగిరి వయొలిన్
మధురై టి. కృష్ణ అయ్యంగార్: మృదంగం

,, 4 సో॥ రా॥ 9-45 రాగం తానం. పల్లవి:
బూదలూర్ కృష్ణమూర్తి శాస్త్రి: గోటువాద్యం
వరహూర్ ముత్తుస్వామి అయ్యర్: వయొలిన్
కారక్కుడి ముత్తు అయ్యర్: మృదంగం

,, 7 గు॥ రా॥ 9-30 లాల్గుడి శ్రీమతి బ్రహ్మానందం: వయొలిన్
పి. శ్రీనివాసన్ మృదంగం

మద్రాస్

,, 8 శు॥ ఉ॥ 9 15 మదురై ఎన్. కృష్ణన్: గాత్రం
ఎ. సేతు మయ్యా వయొలిన్
కోయంబత్తూర్ ఎన్. రామస్వామి: మృదంగం
కె. నా[illegible]యణస్వామి ఘటం

,, 9 శ॥ ఉ॥ 8 0 రాజేశ్వరి పద్మనాభన్ వీణ
పి శ్రీనివాసన్: మృదంగం

,, 11 సో॥ రా॥ 9-45 రాగం. తానం. పల్లవి:
హెచ్. రామచంద్రశాస్త్రి: వేణువు
వి. సేతురామయ్య వయొలిన్
కోయంబత్తూర్ ఎన్. రామస్వామి: మృదంగం
ఎమ్. ఎన్. కందస్వామి: కంజీరా

,, 12 మం॥ రా॥ 9-15 సి. సరోజ, సి లలిత: గాత్రం
వి. ఎల్ వేదగిరి: వయొలిన్
ఎ. ఈశ్వరన్ మృదంగం
మద్రాస్ ఆర్. కల్యాణరామన్ ఘటం

బెంగుళూర్

సెప్టెంబర్ 3 ఆ॥ ఉ॥ 8-30 టి. పుట్టస్వామయ్య: గాత్రం
టి గురురాజప్ప: వయొలిన్
ఎమ్ ఎస్ రామయ్య: మృదంగం

,, 5 మం॥ రా॥ 9-30 పార్వతీ మహాదేవన్: గాత్రం
ఎమ్ ఎస్ సుబ్రహ్మణ్య: వయొలిన్
వి ఎస్ రాజగోపాల్: మృదంగం

,, 10 ఆ॥ ఉ॥ 8 30 ఆర్ ఎస్ కేశవమూర్తి: వీణ
కె ఎస్ గోపాలరావు: మృదంగం

,, 12 మం॥ రా॥ 9-30 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం:
భీమ్‌సేన్ జోషి

తిరుచ్చి

సెప్టెంబర్ 5 మం॥ రా॥ 9-15 తిరువారూర్ వి. నమశ్శివాయం
తిరుగోకర్ణం ఎస్ రంగనాథన్: వయొలిన్
తంజావూర్ ఆర్. రామమూర్తి: మృదంగం
ఉడుమల్‌పేట్టై జి. మారిముత్తుపిళ్ళై: కంజీరా
కుట్రాలం ఎ కణ్ణయ్యన్: ఘటం

,, 8 శు॥ రా॥ 9-15 ఎమ్. జి. గౌరీకుమారి: వీణ
తిరుచ్చి ఎస్. జి. సుందరం: మృదంగం

సంస్కృత న్యాయములు

ఎస్. సి. ఎన్. వెంకటాచార్యులు శతావధాని

అన్నం ఉడికిందో లేదో తెలిసికోవాలంటే ఒకటి రెండు మెతుకులు పట్టిచూస్తే చాలును. అలా మీకు వచ్చిందే 'స్థాలీ పులాక న్యాయం.' ఇలా లోక ప్రసిద్ధమైన దృష్టాంతాన్ని సంగ్రహంగా చెప్పేదానికే న్యాయమని పేరు వచ్చింది. 'భిత్తిస్థమార్జాల న్యాయం' = గోడమీదపిల్లివాటం = 'అంధ్ర వంశ న్యాయం', 'కరతలామలక న్యాయం' ఇత్యాదిగా న్యాయాలు పరశ్శతంగా వాడుకలోకి వచ్చాయి ప్రతిదానికి చివర 'న్యాయం' అనే మాట ఉంటుంది. న్యాయం అంటే ఇక్కడ మాదిరి అని అర్థం.

ఈ న్యాయాలు కొన్ని లోకంలో వాడుకలో ఉన్న కథలనుబట్టి ఏర్పడ్డాయి ఉదాహరణకి 'ఉలూఖల శేషన్యాయం' అత్తవారింటి అల్లుని కథ మీద వచ్చింది. భార్య సమర్తదగా పేరంటం చేసి అత్తగారు చిమ్మిరి తెచ్చిపెడితే తినటానికి సిగ్గుపడి పుచ్చుకోని అల్లుడు రాత్రి అంతా నిద్రపోయాక రోటిలో తలదూర్చి దానికి అంటి ఉన్న చిమ్మిరి నాకిన కథ దీనికి మూలం.

ఆచారాలు

కొన్ని న్యాయాలు వింత ఆచారలనీ, హాస్యసంఘటలనూ తెలియజేయటం కద్దు. ద్రావిడ దేశంలో ప్రాణాయామం చెయ్యటానికి సూటిగా ముక్కు పట్టుకోకుండా తలచుట్టూ చెయ్యి తిప్పి ముక్కుపట్టుకోటం ఆచారం.

'పదాతి న్యాయం' ఇత్యాదులు కొన్ని ఆటలలోని పద్ధతులనుబట్టి వాడుకలోనికి వచ్చాయి. చదరంగంలో బంటు నడచినంతసేపు ఎదురుగా నడుస్తూ చంపేటప్పుడైనా ఐమూలగా తిరిగి చంపుతుంది. దీన్నిబట్టే పదాతి న్యాయం వచ్చింది. ఋజువర్తనగా నడుస్తున్నట్లుండి వక్రమార్గంలో ఇతరులను హింసించే వాళ్ళ విషయంలో ఈ న్యాయం ఉపయోగిస్తారు

ఎన్నో రకాల లోకానుభవాలు ఈ న్యాయాల్లో తెలుస్తూంటాయి. పెళ్ళిళ్ళలో అరుంధతి దర్శనం చేయించటానికి ముందుగా పక్కనే ఉన్న ఒక పెద్ద నక్షత్రాన్ని చూపించి తరువాత మిణుకుమిణుకుమంటున్న అరుంధతీ నక్షత్రాన్ని చూపిస్తారు. దీన్నిబట్టి 'అరుంధతీ ప్రదర్శన న్యాయం' వచ్చింది. "మీ యిల్లెక్కడుండి?" అంటే 'ఫలాని రామస్వామి కోవెల ప్రక్కన నాలుగో ఇల్లు' చెప్పినట్లు. చాలామంది రోజూ 'గతజలసేతు బంధన న్యాయాన్ని' నెమరువేస్తూనే ఉంటారు. 'హస్తి మశకాంతర న్యాయం' కూడా నలుగురి నోళ్ళలో నానేదే. 'కరికపిత్థ న్యాయం'గా మనదేశంలో సంపదలు హరించిపోవటం చూస్తూనే ఉన్నాము కరి మింగిన వెలగపండు కరణి సుమతీ. చాలామంది యువకులు పెద్దపెద్ద డిగ్రీలు సంపాదించి ఉద్యోగావకాశాలు లేక 'విశ్వపారాబద్ధ = పనిలేని మంగలి న్యాయం'గా కాలం గడుపుతునే ఉన్నారు. ఎంత సంపాదించినా ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ రోజుల్లో సంసార సాగరంలో పడి 'కాశకుశావలంబన న్యాయం' అవలంబిస్తున్నారు కొందరు. ఈనాడు కూడా పలుదేశాల ప్రగతిని కానలేక 'కూపస్థమండూక న్యాయం'లో నడుస్తున్నారు కొందరు తిరోగాములు. కొందరికి 'అభావ ప్రవర్తక న్యాయం' ఉండనే ఉంది. పొరుగు రాజ్యాల గొడవలో సతమతమౌతున్న మనకు సరిహద్దుల్లో కొండజాతుల నడవడి 'క్షతేక్షార న్యాయాన్ని' = పుండుమీద కారం జల్లినట్లు = రుచి చూపుతున్నది.

అద్దంలో ఏనుగు

ఈ న్యాయాలను మన కవులు పెక్కుచోట్ల ఉపయోగించుకున్నారు 'ఆదర్శగజన్యాయం' = అద్దంలోని ఏనుగు = 'కొండ అద్దమందు కొంచమై యుండదా' అన్న సూక్తిలో తొంగి చూస్తున్నది.

'చేతనగువాని కార్యము కై
[illegible]గ్గును వంగుగాక అల్పుం
డగునా
ఏతము పడి దావంగును - పాతాళ
ము పీసు దెచ్చి బయలం
జల్లున్'

అనే చాటువులో 'ఘటీయంత్ర న్యాయం' చోటు చేసుకున్నది. 'నిర్ధన మనోరథ న్యాయాన్ని' 'ఉత్పద్యంతే విలీయంతే దరిద్రాణాం మనోరథాః' అనే ఆభాణకం వివరిస్తుంది.

శాస్త్ర ప్రామాణ్యం

పలువురు శాస్త్రకారులు శాస్త్రాంశాలని విశదం చెయ్యటంకోసం ఈ న్యాయాల్ని చక్కగా ఉపయోగించుకున్నారు. పూర్వమీమాంసలో 'హోళాకోత్సవ న్యాయం' ఒకటి వివరించబడింది. ధర్మం విషయంలో శ్రుతి, స్మృతి, శిష్టాచారం ప్రమాణాలు. హోళాకోత్సవమంటే వసంతోత్సవం. ఇది శిష్టాచారంగా ఉన్నది. శిష్టులంటే వేదవేత్తలు. వేదవేత్తలు ఆచరిస్తున్నది కనుక ఈ హోళాకోత్సవానికి ప్రత్యక్షంగా వేదవాక్య ప్రమాణం మనకు కనిపించకపోయినా వేదవేత్తలు వేద ప్రామాణ్యం లేకుండా ఆచరించి ఉండరు కనుక దీనికి వేదమూలత్వం ఊహించబడుతున్నది. ఇలాగే వైదిక శిష్టాచారంలో ఉన్న కొన్ని ధర్మాలకు ప్రత్యక్షంగా శ్రుతి వాక్యం మనకు కనిపించకపోయినా వేదమూలత్వాన్ని అనుమాన ప్రమాణంచేత సాధించుకోవచ్చు ఇలా సాధించుకోటాన్ని హోళాకాన్యాయంగా ప్రామాణ్యం సాధించటం అంటారు. ఐతే దక్షిణ దేశీయుల్లో మేనమామ కూతుర్ని వివాహం చేసుకోటం శిష్టాచారంగా ఉన్నది. ఇది ప్రమాణమౌతుందా అన్నప్పుడు హోళాకా న్యాయంగా శిష్టాచారానికి వేదమూలత్వాన్ని ఊహించి ప్రమాణమని చెప్పవచ్చు. కాని "మాతులస్య సుతాం ఊఢ్వా మాతృగోత్రాం తథైవచ. సమాన ప్రవరాం చైవ త్యక్త్వా చాంద్రాయణం చరేత్" అని స్మృతి చెప్తున్నది. అంటే "మేనమామ కూతుర్నిగానీ, మాతృగోత్రంలో పుట్టిన దాన్నిగానీ తనతో సమానమైన ప్రవరగల దానినిగానీ వివాహమాడితే దాన్ని వదిలిపెట్టి ప్రాయశ్చిత్తంగా చాంద్రాయణం చెయ్యాలి" అని స్మృతికారుడు చెప్తున్నాడు. ఇలాంటప్పుడు స్మృతి శిష్టాచారం అనే వాటిలో వేదమూలత్వాన్ని అనుమానించటానికి బలీయమైనది స్మృతి కనుక ఇలాంటి చోట హోళాకాన్యాయం పనిచెయ్యదు.

చేదుమందుకు పంచదార

పూర్వమీమాంసలోనే 'గుడజిహ్వికా న్యాయం' ఒకటి ఉంది. చేదు మందులు మింగించటానికి ముందు పిల్లల నాలుకలకు బెల్లపు పాకం రాచి మందు మింగటానికి ప్రవృత్తి కల్పించేవారు. పంచదార పూసిన క్వైనా మాత్రలు ఈ రోజుల్లో మింగించినట్లు "ఫలాని యజ్ఞం చేసినవాళ్ళకు ఫలాని గొప్పగొప్ప ఫలితాలు కలుగుతాయి. ఇదివరకు ఫలానివారు ఈ యజ్ఞంచేసి ఫలాని ఫలితం అనుభవించారు" అని ఈ విధమైన అర్థవాద వాక్యాల ద్వారా గుడజిహ్వికా న్యాయంగా వేదం మానవులకు బహ్వాయాసప్రయాస సాధ్యమైన యజ్ఞయాగాది క్రతువులను ఆచరించటానికి ప్రవృత్తి కలిగిస్తున్నది. "ఇలాగే కపింజల న్యాయం" అని ఒకటున్నది. "వసంతాయ కపింజలానాలభేత" అని చెప్పిన శ్రుతి వాక్యంలో కపింజలాన్ అనే బహువచన పదం రెండిటికంటే ఎక్కువ ఎన్నిటికైనా తెలియజేస్తుంది. అలాంటప్పుడు— అంటే సంఖ్య తెలుపనప్పుడు ఎన్ని కౌజు పిట్టలను ఆలంభనం చేయవలె అని సంశయం కలుగుతుంది. అప్పుడు ఏకవచనం ఒకటిని ద్వివచనం రెంటిని బహువచనం మూడుదగ్గిర్నించి అధికసంఖ్య కలవాటిని తెలియజేస్తుంది కనుక సంఖ్య చెప్పనప్పుడు బహువచన ప్రారంభకమైన మూడును సంఖ్యగా గ్రహించాలి అని న్యాయం నిర్ణయించబడినది. కనుక వేదంలో ఎక్కడెక్కడ సంఖ్యను నియమించకుండా బహువచనం చెప్పబడుతుందో అక్క

మర్కట కపింజల న్యాయంగా సంశ్యము గ్రహించవలసి ఉంటుంది.

ఇలాగే న్యాయశాస్త్రంలో, అంటే తర్కశాస్త్రంలో కూడా కొన్ని న్యాయాలు వివరణకోసం స్వీకరించారు. సముద్రంలో ఒక పెద్దతరంగం లేచి అది చిన్నచిన్న తరంగాలుగా, అలలుగా వ్యాపిస్తుంది. ఈ దృష్టాంతాన్ని "వీచీతరంగ న్యాయం" అన్నారు. శబ్దము ఆకాశంలో ఏవిధంగా ప్రసరిస్తుందీ అనేదానికి ఈ వీచీతరంగ న్యాయం తార్కికులు ఉదహరించారు. శబ్దం ఉత్పత్తి అయినచోట పెద్ద తరంగంలాగ బయలుదేరి చిన్నతరంగాలుగా అలలుగా దూరదూరాలకు ప్రసరిస్తుంది అని ఈ వీచీతరంగ న్యాయం సాయంతో వివరించారు. ఐతే శబ్దం ఒకవైపుకే అలా ప్రసరిస్తుందేమో అనే అనుమానం కలగకుండా "కదంబ ముకుళ న్యాయం"తో గూడా ఈ శబ్దప్రసారాన్ని తార్కికులు దాని రేకలు ఎలా విచ్చుకుంటాయో అలాగే ఉత్పత్తి స్థానంలో శబ్దం నలువైపులకు ఏకరీతిగా వ్యాపిస్తుంది అని ఈ ఉదాహరణంతో చూపించారు.

యదార్థ జ్ఞానం

వేదాంతశాస్త్రంలో ఈ న్యాయాల ఉపయోగం బాగా కనపడుతుంది. ఉపనిషత్తులోనే ఇది ప్రారంభించింది. "యథోర్ణనాభిః సృజతే గృహ్ణతే చ" అని సృష్టి విధానాన్ని వైదిక ఋషులు వర్ణించారు. దీన్నించే "ఊర్ణనాభి న్యాయం" వచ్చింది. సాలెపురుగు తనలోనించి తంతుసంతానాన్ని వెలువరించి రకరకాలుగా గూడు అల్లుకొని మళ్ళీ ఆ తంతు సంతానాన్ని తనలోకే గ్రహించుకుంటుంది. ఊర్ణనాభి న్యాయానికి అర్థం ఇది. అలాగే పరమాత్మ తనలోనుంచే ఈ ప్రపంచాన్ని వెలువరించి మళ్ళీ తనలోనే లీనం చేసుకుంటాడు అనే విషయాన్ని ఈ ఊర్ణనాభి న్యాయం చేత ఋషులు వివరించారు. ఈ జగత్తుయొక్క స్వభావాన్ని తెలియచెప్పటానికి "శుక్తి రజత న్యాయం" "రజ్జుసర్ప న్యాయం" ఆధారంగా తీసుకున్నారు. ఎండలో మిలమిలా మెరుస్తున్న ఆల్చిప్పను చూచి అది వెండిఏమో అని భ్రమపడతాం. తీరా దాన్ని పరికించిచూస్తే వెండికాదనీ, వెండిలాగ మెరిసి మనను భ్రమపెట్టిందనీ తెలుసుకుంటాం. ఇదే శుక్తిరజత న్యాయం. మసక చీకట్లో దారినపోతూ ఉంటే అక్కడపడి ఉన్న ఒక తాడును చూచి అది పామని కొంచెం భయంగా కొంతసేపు పరికించి చూసి పామైతే కదలకుండా ఉంటుందా అని బాగా విచారించి చూచి అది కాదనీ, మనకు పామనే భ్రమ కలిగించిందనీ తెలుసుకొని నవ్వుకుంటాం. ఇదే రజ్జుసర్ప న్యాయం. ఆల్చిప్ప వెండి అనిపించినట్టు, తాడు పామనిపించినట్టు పరమాత్మయందు మనం చూస్తున్న ఈ ప్రపంచమంతా ఉన్నట్టు కనపడి భ్రమ కలిగిస్తున్నది. ఈ భ్రమ మనకు అజ్ఞానంవల్ల కలుగుతున్నది. యదార్థ జ్ఞానంవల్ల ఆల్చిప్ప ఆల్చిప్పగానూ తాడును తాడుగానూ తెలిసికొన్నట్లే గురుకృపాలబ్ధమైన జ్ఞానంవల్ల ఈ ప్రపంచం ప్రాతిభాసికములైన వెండీ పామూ మరికే అసత్యమని ఈ భ్రమకు అధిష్ఠానమైన పరమాత్మ ఒక్కడే సత్యపదార్థమనీ తెలుసుకున్నప్పుడు "అహం బ్రహ్మాస్మి" అనే అనుభూతి రూపమైన ముక్తావస్థ కలుగుతుంది.

మోక్షసాధన

జీవుడికి ముక్తి స్వప్రయత్నం వల్ల కలుగుతుందా లేక పరమాత్మ అనుగ్రహంవల్ల కలుగుతుందా అనే విషయాన్ని వైష్ణవాచార్యులు "మర్కట కిశోర న్యాయం" "మార్జాల కిశోర న్యాయం" అవలంబించి వివరించారు. వేదాంత దేశికులు మొదలైనవారు మర్కట కిశోర న్యాయం అవలంబించారు అంటే కోతి ఒకచెట్టుమీంచి ఇంకో చెట్టుమీదకు గిరిరేటప్పుడు కోతిపిల్ల తల్లికడుపును గట్టిగా పట్టుకొని ఉంటుంది. పిల్ల పడకుండా ఉండటానికి పిల్ల ప్రయత్నమేగానీ తల్లి ప్రయత్నం తక్కువ. అలాగే పరమాత్మను పొందటానికి జీవుడి ప్రయత్నం చాలా అవసరమని వీరి భావ. ఆళ్వారాచార్యులు మార్జాల కిశోర న్యాయాన్ని గ్రహించారు. పిల్లి తనకు పుట్టిన పిల్లలు అశక్తులై ఉండగా తల్లిపిల్లి వాటిని నోట కరచుకొని సురక్షిత స్థానాలకు తీసుకెళుతుందనేది లోకప్రసిద్ధం. అలాగే సంసారబంధంలో మునిగిఉన్న జీవుడు సర్వేశ్వరుడుడే తనకు రక్షకుడని నమ్ముకొని ఉంటే అతడే వీడికి మోక్షం ప్రసాదిస్తాడని వీరి ఆశయం. దీనికి ఉపబలంగా గీతాచార్యుడు చెప్పిన "అహం త్వా సర్వ పాపేభ్యో మోక్షయిష్యామి" అన్న అభయవచనం ప్రమాణీకరిస్తున్నారు.

వ్యాకరణ భాష్యం

శబ్దశాస్త్రంలో కూడా కొన్ని న్యాయాలు గ్రహించి ఆవశ్యక విషయాలు వివరించటం జరిగింది. "వృద్ధిరాదైచ్" అనే సూత్రంలో ఆ, ఐ, ఔ అనే అక్షరాల సముదాయానికి వృద్ధి సంజ్ఞ వస్తుందా? లేక వాటిలో ప్రతి అక్షరానికి వృద్ధిసంజ్ఞ వస్తుందా అని ప్రశ్నించుకొని ప్రతి అక్షరానికి వృద్ధి సంజ్ఞ వస్తుంది అని భాష్యకారులు సిద్ధాంతం చేశారు. దీనికి ఉదాహరణంగా "బ్రాహ్మణ భోజన న్యాయం" గ్రహించారు. "దేవదత్త యజ్ఞదత్త విష్ణుమిత్రాః భోజ్యంతామితి న చోచ్యతే ప్రత్యేకమితి ప్రత్యేకం భుజిః పరిసమాప్యతే" అంటే దేవదత్త, యజ్ఞదత్త విష్ణుమిత్రులకు భోజనం పెట్టండి అనే చెప్తారేగానీ వీరిలో ఒక్కొక్కరికి భోజనం పెట్టండి అని చెప్పరు. కానీ భోజనం పెట్టేవారు ప్రతి ఒక్కరికీ భోజనం పెడతారు. ఈ విధంగానే అదైచ్ లకు వృద్ధిసంజ్ఞ అంటే అ ఐ ఔ లలో ప్రతిదానికి వృద్ధి సంజ్ఞ చెప్పినట్లు గ్రహించాలి. దీనిమీద పూర్వపక్షవాది "గర్గశత దండ న్యాయం" చెప్పి భాష్యకారుడి వాదం కాదన్నాడు. "తద్యథా గర్గాః శతం దండ్యంతాం ఇతి అర్థినశ్చ రాజానో హిరణ్యేన భవంతి న చ ప్రత్యేకం దండయంతి" అంటే గర్గవంశీయులకు నూరు పణాలు జుల్మానా విధించమన్నప్పుడు వసూలు చేసేవాడు ప్రతి గర్గవంశీయుడి దగ్గర నూరు పణాలు వసూలు చేయరు. మొత్తం గర్గవంశీయులమీద సముదాయంగా నూరు పణాలు వసూలు చేస్తారు. కనుక ఇక్కడ వృద్ధి అనేది సముదాయంమీద ప్రవర్తిస్తే వృద్ధి అనే సంజ్ఞ దైచ్ సముదాయానికే వర్తిస్తుంది గానీ ఒక్కొక్క దానికీ వర్తించదు. అని పూర్వపక్షవాదం. గర్గశతదండన్యాయంలో సముదాయంగా అని చెప్పకపోయి సముదాయాన్ని గ్రహించినట్లే బ్రాహ్మణ భోజన న్యాయంలో ప్రత్యేకం అని చెప్పకపోయినా ప్రత్యేకంగా గ్రహించటంలో వింతేమీ లేదు. కనక ఆ, ఐ, ఔ లకు ప్రతిదానికీ వృద్ధిసంజ్ఞ వస్తుంది అని భాష్యకారులు సిద్ధాంతం చేశారు. వ్యాకరణ మహాభాష్యంలో ఇలాంటి న్యాయాలు కోకొల్లలు.

అలంకార శాస్త్రం

అలంకార శాస్త్రంలో న్యాయాలు కొన్ని అలంకారాలకు మూలంగా ఉన్నాయి. "ఖలేకపోత న్యాయేన బహూనాం కార్యసాధనే. కారణానాం సముద్భేదః ద్వితీయః సముచ్చయః" కళ్ళంలో గింజలకోసం ఒక్కసారిగా పావురాలు వ్రాలటం చూస్తూ ఉంటాం. ఈ విధంగా ఒక్కసారిగా అనేకం చేరటం సంభవించినప్పుడు "ఖలేకపోత న్యాయం"గా చేరినవి అంటాము. ఖలం అంటే కళ్ళం కపోతాలంటే పావురాలు. ఇలాగే ఒక కార్యం నిర్వహించటానికి అనేక కారణాలు ఒకసారిగా ఏర్పడినప్పుడు ఒక రకమైన సముచ్చయాలంకారమౌతుంది. ప్రతాపరుద్రుడి లోకోత్తరత్వాన్ని ప్రకాశింపచెయ్యటానికి కీర్తికార్యము, వడవడి విద్య, కులము అహమహమికతో కారణత్వాన్ని పొందుతున్నవి అనేది ఈ సముచ్చయాలంకారానికి ఉదాహరణ. ఇలాగే "కాకతాళీయ న్యాయం" సమాధ్యలంకారంలోనూ, "కైముత్య న్యాయం" అర్థాపత్త్యలంకారంలోనూ కనపడుతుంటాయి.

ఈ న్యాయాలు లోకానుభవ బాహుళ్యాన్నిబట్టి ఎన్నో వాడుకలో ఉన్నాయి. ఏదో "స్థాలీ పులాక న్యాయం"గా మాత్రమే ఇప్పుడు సమీక్షించాను.

వాణి

ప్రతి నెలా 7, 22 తేదీలలో

విడిప్రతి వెల 35 పైసలు

పుస్తక పరిచయము

నాగళ్ళ గురుప్రసాదరావు

అమరుకం—రసమంజరి

శంకరాచార్యులు రచించినట్లుగా చెప్పబడుతున్న కావ్యం అమరు కావ్యం. ఇది శృంగార రసప్రధానమైన కావ్యం. ఒక్కొక్క శ్లోకంలో నాయిక యొక్క చిత్తవృత్తి సూక్ష్మాతి సూక్ష్మంగా వర్ణింపబడింది. ఈ అమరుక కావ్యాన్ని వింజమూరి శివరామరావుగారు స్వేచ్ఛగా ఆంధ్రీకరించారు. శివరామరావుగారి అనువాదము సరళమూ, మనోహరమూ అయినట్టిది. నాయిక చిత్తవృత్తికి అనుకూలమయిన తెలుగు పలుకుబడిని శివరామరావుగారు ఎన్నిగా సమకూర్చారు. ఒక శ్లోకానువాదాన్ని చూస్తే శివరామరావుగారి అనువాదం సౌందర్యం అవగతమవుతుంది.

నాయిక ప్రియుని కడకు తన దూతికను పంపిస్తుంది. ఆ దూతిక నాయకుని కడ ఆనందాన్ని అనుభవించి తిరిగి నాయిక కడకు వస్తుంది. నాయిక దూతిక శరీరంపైన భోగచిహ్నాలన్ని గుర్తిస్తుంది. గుర్తించి ఆమెను ప్రశ్నిస్తుంది. వంచకియైన దూతిక తన ప్రజ్ఞాబలంతో తాను జేసిన దుశ్చేష్టితాన్ని కప్పిపుచ్చుకోటానికి అతికినట్లు ప్రత్యుత్తర మిస్తుంది.

ఏల చెమర్చె నీ మొగము? ఎండకు కన్నులు నయ్యె నెఱ్ఱనై
నేలొకో? వానివి మాటలకు; ఏటికి చాలగ రేగె ముంగురుల్?
గాలికి; ఏల మైపడలె? కాల్నడ బోవుట; ఔనుగాని దూ
తీ యధరమ్మునయి తెల్పుము నొక్కుల జాడ లేలనే?

దోషాత్ అనుదానికి, భ్రష్టం కుచతటముత్తరీయకషణాత్— అనుదానికి అనువాదంలో చోటులేదు

శివరామరావుగారు అనువదించిన మరొక శాస్త్రకావ్యం రసమంజరి. ఈ రసమంజరిని భానుమిశ్రుడు సంస్కృతంలో రచించాడు.

సంస్కృతాలంకారికులు నాయికా నాయకులను వారి సహాయకారులను పలురకాలుగా విభజించారు. ఆ [illegible]లంలో స్థూలంగా ఉన్న యీ విభజనం అనంతర కాలంలో సూక్ష్మాతి సూక్ష్మంగా పరిణమించింది. శృంగారం రసరాజం కాబట్టి యీ నాయికా నాయక విభజనం కూడా ఎక్కువగా దానిపరంగానే జరిగింది. సూక్ష్మాతి సూక్ష్మంగా నాయికా నాయకులను వారి సహాయకాలను శృంగారపరంగా విభజించినవాడు భానుమిశ్రుడు. అతడు కేవలమూ లక్షణాలను చెప్పలేదు; ఆయా నాయికా నాయకుల చతుర్విధాభినయాలను వర్ణించుకుంటూ పోయాడు. తత్త్వాన్నిబట్టి రసమంజరి కూడా అమరుకాన్ని పోలియుంటుంది.

శివరామరావుగారు రసమంజరిని కూడా అమరుకం మాదిరిగానే స్వేచ్ఛగా అనువదించారు. ధారళమైన శయ్య, ప్రకరణోచితమైన శైలి పండబారిన తెలుగుపలుకుబడీ శివరామరావుగారి అనువాద లక్షణాలు. భర్త పొరుగూరికి వెళ్ళుతున్నాడని విని బాధపడే నాయికను ప్రవత్స్యత్పతిక అంటాడు భానుమిశ్రుడు. [illegible]కీయమైన ప్రవత్స్యత్పతికను వర్ణించిన శ్లోకాన్ని శివరామరావుగారీ విధంగా అనువదించారు.

పాదయుగమ్మునుంచితిని పన్నగమస్తకమందు, సర్వ మ
ర్యాదలు వీడి పూజ్యుల నిరాకృతిజేసితి, నీ నిమిత్తమై
యేది యొనర్పలేదు ప్రణయేశ్వర! నీవు ప్రయాణమైన, న
న్నీ దురితములెల్ల దహియింపవె? నాకిక యాతనాగ్నులై....

అమరుకమూ రసమంజరీ రెండూ ఒకే పుస్తకంగా ముద్రింపబడ్డాయి. రచయిత వింజమూరి శివరామరావుగారు. వెల రెండు రూపాయలు.

ఆత్మవిచారము

శంకర భగవత్పాదుల అద్వైతదర్శనం అతిగహనమయినట్టిది. అతిలోక శేముషీధురంధరులయిన శంకర భగవత్పాదులు అద్వైతాన్ని తర్కశాస్త్ర బలంతో పాదుకొల్పారు. ఈ ప్రపంచముయొక్క ఆద్యంతాలను గూర్చి, స్వరూప స్వభావాలను గూర్చి, తెలిసికోవాలని అనాదికాలంనుండి మానవుడు ఆరాటపడుతూనే యున్నాడు. ఆయా దేశాల్లోని ప్రజ్ఞామూర్తులు స్వానుభవాన్ని పురస్కరించికొని అనేక విధాలుగా సమాధానాలు చెప్పుకుంటూ పోయారు. శంకరాచార్యులు కూడా తన ముందు [illegible]లుగా వెలసిన బౌద్ధ సమయంలోని కొన్ని విశేషాలను స్వీకరించి తన అనుభవాన్ని జోడించి అద్వైతదర్శనం నిలిపారు. ఈ అద్వైతదర్శనాన్ని అర్థంచేసికోవటం సామాన్యులకు సాధ్యమయ్యే పనిగాదు. అయినప్పటికీ, మిన్నికంటి గురునాథశర్మగారు విద్యావంతులకు సులభంగా అర్థమయ్యేటట్లుగా....ఆత్మవిచారము అనే సద్గ్రంథాన్ని రచించారు. ప్రశ్నోత్తర రూపంలో ఉండటం యీ గ్రంథముయొక్క విశేషం. శైలిగూడా సరళ సుందరంగా గురువు శిష్యునకు బోధించుతున్నట్లుగా వున్నది. ఆద్యంతమూ రచన గ్రాంథిక భాషలో సాఫీగా నడిచింది.

గ్రంథాన్ని అనేక శీర్షికల క్రింద విభజించి గురునాథశర్మగారీ ఆత్మవిచారము రచించారు. ఆత్మలక్షణం ఏమిటి, అధ్యాసం స్వరూప మెట్లాంటిది? ఆనందం అంటే ఏమిటి? వస్తుజ్ఞానం ఎటువంటిది? జీవేశ్వరుల తాదాత్మ్యం ఎట్టిది? మొదలయిన వానిని గురునాథశర్మగారు సరళంగా వివరించారు. ఆయా సందర్భాలకు తగినట్లుగా సురేశ్వరాచార్యులు, విద్యారణ్యస్వామి మొదలైనవారి మాటల్ని యుదాహరించారు. బెల్లంకొండ రామరాయల అభిప్రాయానుగుణంగా గూఢవిషయాల్ని కరతలామలకం

(తరువాయి 47-వ పేజీలో)

తెనాలి రామకృష్ణుడు

(6-వ పేజీ తరువాయి)

కవియల్లసాని పెద్దన
కవితిక్కన సోమయాజి గణుతింపంగా
కవి నేను రామకృష్ణుఁడ
కవియను నామంబు నీరుకాకికి లేదే.

మఱియొకనాఁడు పొంగితీపదమత్తుడైన కవియొకఁడు రాయల సభకు వచ్చి తాఁజదువు పద్యమున కర్థము చెప్పఁగలరా యని యిట్లు చదివెను.

రాజనందనరాజరాజాత్మజులసాటి
తలఁపనన్నయ వేమధరణిపతికి

[ఇట్లే తక్కిన మూడు పాదములు]

తర్వాత గీతము....

భావభవభోగసత్కళాభావములను....

[ఇట్లే తక్కిన మూడు పాదములు]

రాజు కవులవంకఁ జూచెను. కవుల మొగములు తెల్లఁబోయెను. వెంటనే మన రామకృష్ణుఁడు లేచి యిటువంటి పద్యము నేనొకటి వ్రాసియున్నాను. దానికి కవి రేపువచ్చి యర్థము చెప్పగారక. మేము అకవి పద్యమున కప్పుడే యర్థము చెప్పెదము అని యాపద్య మిట్లు చదివెనఁట.

మేఁకతోఁకకుమేఁకతోఁక మేఁకకుతోఁక
మేఁకతోఁకామేఁకతోకమేక....

[ఇట్లే తక్కిన మూడు పాదములు]

ఇఁక గీతము....

మేఁకతోఁకకుమేఁకకుతోఁక మేఁక....

[ఇట్లే తక్కిన మూడు పాదములు]

తన గ్రంథము నాక్షేపించెనను కోపమున ఒకనాఁడు పింగళి సూరన-తెనాలి రామలింగఁడు, తినాఁడుర తప్పైఁడంత తియ్యని తెల్లంబు—అనునంతజాలకు వ్రాసియుంచెనఁట. మన కవి దానిని వెంటనే యందు '-ఎన్నంగ మన పింగళి సూరన్నకు నోరంత పేడయెపోయెనురా....అని పూర్తిచేసి యందున్న వారిని నవ్వించెనఁట

పాతివ్రత్య ప్రదర్శిని యను గ్రంథము నొకానొక కవి తెచ్చి రాయల సభలో చదువ మొదలుపెట్టి తన రచనా వైఖరిని గూర్చి యాత్మస్తుతి చేసికొనెను. అంత తెనాలి కవి లేచి, అయ్యా ఇదంతయుచాలు, నీ మనస్సునకు నచ్చిన యొక పద్యమును చదువుము. చూతమనెను. ఆ కవి యిట్లు చదువ నారంభించెను.

పతికి నుతాడక. పలుమఱునేడ్వక, య యక్క, మిగుల గయ్యాళిగాక ఇంతమాత్రము చదివినదే రామకృష్ణుఁడు ఇఁక చాలు పై చరణము చదువనక్కఱలేదు. ఈ పద్యము విన్నంత మాత్రమున ఏ యాఁడుదియు భర్తకు లోఁబడియుండదు. వంట గూడ చేయదు మంచి పాతివ్రత్య ప్రదర్శిని....అని యాక్షేపించి రాయల కోరికపై దానికిట్లర్థము చెప్పెను.

పతివ్రతల నైజములలో మొదటిది—పతికి మాటాడక....భర్త ఎన్నిసారులు పిలిచినను బదులు పలుకరాదు. రెండవది—పలుమఱునేడ్వక....పలుసారులు ఏడువరాదుగాని ఏదో నాలుగైదుసారులు లెక్కగా నిత్యము ఏడువవలసినది. మూఁడవది-అలియక....ఎంతటి యవసరమున్నను దేహము అలియక శ్రమ చెందక చూచుకోవలెను. వంటవార్పు చేయరాదనుట. నాల్గవది-మిగుల గయ్యాళి కాక....అనఁగా కొంచెము గయ్యాళికాకున్న పతివ్రత కాదు. ఈ వికృతార్థమును విని రాజు, సభ్యులు నవ్విరి.

రాయలొకనాఁడు మనుచరిత్ర, పారిజాతాపహరణ, వసుచరిత్ర ప్రబంధములలోని ఏర్పు పద్యముల మూఁటిని జదివి యవి యెట్లున్నవో తెలుపఁగోరెను. అంత రామకృష్ణుఁడు అల్లసాని పెద్దన అటు ఇటు ఏడ్చెను, ముక్కుతిమ్మన్న ముద్దుముద్దుగా నేడ్చెను, భట్టుమూర్తి బావురని ఏడ్చెను....అని చెప్పగా అందరు ఫక్కున నవ్విరి.



అర్. కె. శికంఠన్ (హైదరాబాద్. సెప్టెంబర్ 9)


ఒకనాఁడు ఆస్థానములో వైష్ణవులు అప్పయ్య దీక్షితుల కంటె ముందుగా తాతాచార్యులకు ప్రథమతాంబూలమియ్యవలె నని యిట్లనిరి.

అప్పయ్యదీక్షితాత్పూర్వం తాతః పూజ్యోవసంశయః.
అందులకు మన కవి యుత్తరార్థమిట్లు పూరించెను.
ముఖప్రక్షాళనాత్పూర్వం పదప్రక్షాళనం యథా

ఇట్లే.... అపశబ్దభయంనాస్తి అప్పలాచార్యసన్నిధౌ.... అని చెప్పినందులకు, అనాచారభయంనాస్తి తిప్పమ్మాత్తస్యసన్నిధౌ.... అని పూర్తిచేసినాఁడు రామకృష్ణుఁడు. ఇంక నిట్టివెన్నో కలవు. కాలము చాలదు. ఇఁక నీతని పాండురంగమాహాత్మ్యములోని హాస్య వైఖరి వింటక చవిచూతము

ఈ గ్రంథమున నిగమశర్మోపాఖ్యానము చాల రసవంతమైన ఘట్టము. దుర్వ్యవహారముతో విహరించు దుర్విదగ్ధుఁడైన నిగమశర్మ యొకనాఁటి రాత్రి తిండికి లేక యక్కగారి నీతిబోధకు లోఁబడి నూవివేకి గొన్నినాళ్ళుండి యొకనాఁటి అర్ధరాత్రి ఇంటిలోనున్న సొమ్మంతయు నూచముట్టుగ హరించుకొని పరారియయ్యెను. మఱునాఁటి యుదయమున తమ సొమ్ములు పోయిన దానికి ఇంటిలోనివారు వగచిన వైఖరి నిట్లు వర్ణించినాఁడు కవి.

శోకించువృద్ధ భూసురుఁడాత్మపితృదత్త
దర్భముద్రికకుఁ జిత్తంబుగలఁగి
అత్తయిచ్చిన హరినుదర్శనపుఁబేరునకు
ముత్తయిదువ వనటఁబొందు



టి. ఎస్. త్యాగరాజన్: రాగం, తానం, పల్లవి (మద్రాస్, సెప్టెంబర్ 14)

కొత్తగాఁజేయించుకొన్న ముక్కరకున్న
యద దుర్వారయై యాయాఁడుబిడ్డ
జామాతవెతఁబొందు వ్యామోహియై
నవగ్రహకర్ణవేష్టన భ్రంశమునకు

ఎంత దుర్బుద్ధి ఎంత దుర్భ్రాంతి యహహ
సర్వధనములు సద్గురాచార శీలుఁ
డూఁచముట్టుగ నింటఁ గొంపోయుఁ దికిపమట
యెఱుఁగదో గాక యవ్వేళ యెఱుకగలదె?

ఇంటిలోని సొమ్మంతయు ఆ దుష్టుఁ డపహరించుకొని పోయినాఁడు. అంత ఆస్తిపోయినదని యేడ్వక ఒక్కొక్కరు ఒక్కొక్క యల్పకారణమునకై ఏడ్చినారు. వృద్ధబ్రాహ్మణుఁడు తన తండ్రియొసగిన దర్భముద్రికపోయినదని, తల్లి అత్తగారిచ్చిన సుదర్శనపుఁబేరు పోయినదని. ఏడ్చిరి గాని సంసారము చేయు వయస్సుగల కొడుకు తప్పి పోయినాఁడని యాతల్లిదండ్రులు వగవలేదు. అక్క, తాను పెద్దగా కావించిన హితబోధను పెడచెవినిబెట్టి తమ్ముడు లేఁబాయపు భార్య జీవితము గంగపాలు చేసి పారిపోయెనే అని యిందుకేని చింతింపక కొత్తగా చేయించుకొన్న ముక్కరకు ఇరుగు పొరుగు వారెంత యోదార్చినను ఉపశమింపక దుర్వారయై వెక్కి వెక్కి యేడ్చినది. ఇఁక ఇంటియల్లుడేడ్చుట వింతగాదు. ఇంతటి చక్కని హాస్యము మన కావ్యములలో మృగ్యము వారి యీ ప్రవర్తనను చూచి కవి—ఎంత దుర్బుద్ధి, ఎంత దుర్భ్రాంతి అని పరిహసించుచున్నాఁడు. సర్వనాశమును గుర్తింపక అల్పవస్తువులకై పరితపించువారి వర్తనము హాస్యాస్పదముకాక మరేమి?

ఈ గ్రంథమున సుశీలయను పతివ్రత కథ యొకటిగలదు ఆమెకు పరమ దుష్టుడు పరమ లోభియగు భర్త దాపురించెను. అటువంటి మగనితోడ కసిఁబిసిఁ పోట్లాడుకొనుచు నోర్చి లోపలనుకొనక ధాత మూలక తండ్రి నేతకువగపక యాసతి సహకరము వేయును. వాఁడు కూటికై ముక్క ధాన్యములిచ్చును. అదియు కొన్ని గొంటు కొన్ని కొన్ని తుటారములాడి మూనరాకెన్నికపిన్ని నాళ్ళకిని యిన్నని కొలిచి యిచ్చును. ఈ వర్ణన హాస్యశ్యోతకము. ఆ మహాలోభి గుణవిశేషము లింకను ఇట్లు వర్ణింపబడినవి

ప్రస్తుతంబని పదార్థములు రాతులవేడికొని తెచ్చి యమ్మింపుఁ గోమటిండ్ల, మూటముల్లెగిచి గుమ్మళకొల్పులవె మెత్తులూడ్వఁడు వ నెపమునుగాని. ఎట్టి చుట్టపుఁ బేవి యింటికేతేర రెండవ సూతకముదెల్పి యవలఁజొనుపు. మును ప్రతిశ్రుతము చేసినపైఁడి రాకున్న ముచ్చిచ్చునకు వేఁగువచ్చుదనుక.

పసరు గాకాయ లవణాయవాయటంచు
పెనఁగు ధూళిః పరగృహాదపియమంచ
మంచి యీఁగలుఁగాటు పామునకు బలియు
నౌనఁడవి తర్రకై పొక్కసాపివసుఁ డని

తనయింట వివాహాది శుభ ప్రయోజనములని అబద్ధము చెప్పి రాజుల యాచించి తెచ్చిన వస్తువుల కోమటిండ్లలో అమ్మించును. పస్తయిన నుండును గాని కొల్చిలోని ధాన్యమును పైకి తీయఁడు. ఎట్టి చుట్టమైనను ఇంటికి వచ్చిన సూతకమని చెప్పి కూడు పెట్టక సాఁగనంపి వారిని బంపివేయును సూతకమని చెప్పినప్పుడా బంధువులు వానియింట భుజింతురా? తమంతతామే కదలి పోవుదురు. ఎంతటి సులభోపాయము. మాటయిచ్చిన సొమ్ము చేతికివచ్చునందాఁక వదలఁడు ఎవరే కాసిచ్చినను అది కూతకో ఉప్పునకో యగునని పెనఁగులాడును అంతకుపై ఇతరులయింటి నుండి దుమ్మునచ్చినను సరే అదియు లాభమని విడిచిపెట్టువాఁడుకాఁడు ఆహా.... కవి సుశీలముగని నెంతటి లుబ్ధాగ్రేసర చక్రవర్తిగా చిత్రించినాఁడు? వానిని జూచి నవ్వకుండుటకు సాధ్యమగునా? ఇంతకు మించిన వికట హాస్యమెందుండును?

ఈ కవి సాధారణముగా గ్రంథమందెల్లెడల వర్ణనలు కథలు ఆకాలపు పెద్దనాదులవలెఁగాక వికటముగ వక్రముగ హాస్యప్రచురముగ రచించుచువచ్చెను. అట్టివాటిని గొన్నింటిని సూచించెద బూఁచివాఁడుగ మేనబూదిఁబూసిన వారఁట ప్రమథవీరులు, చిన్నికృష్ణుఁడు దిస్సమొలవాఁడు, చిప్పకూఁకటివాఁడు శ్రీకృష్ణుఁడు దేవకీ కర్ణము కర్ణకమనగా దూడ. దేవకిబిడ్డయనుట, ప్రాయపు ప్రొద్దంత కొంతపడమర దిరిగెన్. పణువులకు పళల చెలువున పుటపుటనైయున్న కృష్ణుని చిన్నిబొజ్జకదలఁగన్, విషయాంతరము గిల్లివేయవిచానికి ఇనుకతచ్చెడమున కెంతదవ్వు. పొదలు నీ పుక్కిటిపువ్వుకాన్పునఁగదా పెనుమాలు పిల్లలఁ బెట్టుబెల్ల—అని విష్ణుస్తుతి, నిడువాలుఁగను చూపువిగిడి నచో నెల్ల బీడెండ రేయెండ పెద్దియాడ నిగమశర్మాభిదానంబు నేతిబీరఁ యవోలె, చీమునెలెఁ గూడఁబెట్టి యార్జితము నేయు విత్తము, ఈ వడుగు బడిమీఁదఁబోవుచున్నాఁడు, ఏమీ మునులే గృహస్థులు రమించుచెపె యెగ్గెద గుణాంగనాతతిన్, బళిరా తేరకు దేశదక్కినిటు రిబచాగారుకుండుమ చంచలు దాటి చుచు, ఎడ్డతనపు గయినేఁతలదడ్డులు నడచిరి పురస్సరద్వాద్యముగా, అప్పలమూయేటికి నెత్తిగొట్టుకొనగ సన్యాసమున్ న్యాసముగ్, ధనవంతుఁడయ్యును వ్యాహంబుదొరఁగి మూటలు నాకుఁ బెనవీతంబువులఁ దగిలి, కసరయెంగిలిచేతఁగాకి త్రోయనివాఁడు పరాశరుఁడాడియైన యయ్యలయు రాయవంటిహృదయంబుల విరుగఁజేయుబోయ హవిలుతుఁడు, అలమి గుడిమ్రింగువానికిఁ దలుపులప్పడంబులు, కుప్పఁతిచ్చిడివేలాలు కొలుచుఁగోరు. మడుఁగు నగము మైలమునగమే. కాశీక్షేత్రమునుండి నామకగజాలానసముడుండి గజమైనవి. కాశి అయేనుఁగును గట్టు గుంజయైయది ఎన్నికల్పంబులలిగిన దేనుయేడ్ల పెయ్యి ప్రాయంబుగఁ కొయ్య విట్టలయ్య. గణానుఁడు కపిలనుఁడు, అదిదేవుఁడు అవివి, బ్రహ్మచారి గోఁచికట్టు, కప్పతికొడుకు

ఈ విధముగా శబ్దప్రయోగములలోను, వాక్యవిన్యాసములోను వికటహాస్యమడుగడుగున స్ఫురింపనట్లు రచించినాఁడు రామకృష్ణుఁడు

రామకృష్ణుని జీవితమే హాస్యమయము. అతఁడే మాట పలికినను హాస్యము జాలువాఱుచుండును, ఇది ముఖ్యముగ అతని రాయల విద్వత్కవితాగోష్ఠిలోను, అతని రచనలలోను గాంచవచ్చును. మన తెనుఁగు సాహిత్యములో తెనాలి రామకృష్ణుని వంటి హాస్యకవి లేఁడని చెప్పవచ్చును.

(44 వ పేజీ తరువాయి)

పుస్తక పరిచయము

చేయటానికి గురునాథశర్మగారు ప్రయత్నించారు. వాదబలంకోసం ప్రస్థానత్రయ వాక్యాల్ని యుటంకించారు.

శర్మగారి రచనావిధానాన్ని తెలిసికోటానికి ఒక ఘట్టం చూస్తే సరిపోతుంది. జ్ఞానము సాకారమా? అనే శీర్షికక్రింద ప్రశ్నోత్తరాలిక్రింద విధంగా వున్నాయి.

ప్ర. జ్ఞానము సాకారమా? నిరాకారమా? నిరాకారమైన నెవరికి దెలియునుగా-ప్రత్యక్షము గాదుగాన.

ఉ. ప్రత్యక్షముగానిచో పిల్లవానిం గుండెదెచ్చిన వాడెట్లు తెచ్చుచున్నాడు? ఇది ఘటమని తెలియుటయే ఘటజ్ఞానము వానికి ప్రత్యక్షమగుట. జ్ఞానమువలననే జేయము నెఱఁగుట.

ప్ర. అయితే ఘటమునట్టి ఘటజ్ఞానము సాకారమే?

ఉ. విషయాంతమగు ఘటము సాకారముగాని విషయి యగు జ్ఞానము సాకారముగాదు. ఇది ఘటమను జ్ఞానమునకు కంబుగ్రీవాద్యాకారము లేదు ఎవనికిని జ్ఞానమందు రూపము కన్పింపదు, ఇది ఘటమను వాక్యమందు ఘటశబ్దమున్నదిగాని జ్ఞానమందు లేదు.

ప్ర. ఇది ఘటజ్ఞానమనుటలో ఘటశబ్ద మున్నదిగా?

ఉ. అది వాక్యముగాన ఘటశబ్ద మున్నది. శబ్దముతో కదిగదా వాక్యము దాని యర్థమందు శబ్దమెట్లుండును? అట్లు శబ్దమున్న నర్థజ్ఞానముగూడ నొక వాక్యమగును. ఆ వాక్యమందలి శబ్దమునకు మరొక అర్థజ్ఞానముగావలె. అనవస్థ పట్టును.

ఈ విధంగా శర్మగారి వచన సాగిపోతూంటుంది. వారి పరిశ్రమ బహుధా ప్రశంసనీయం. ఈ పుస్తకం యీక్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకోవచ్చు: మినికంటి గురునాథశర్మ, బ్రాడీపేట 6వ లైను, 6-వ అడ్డరోడ్డు, గుంటూరు-2. వెల మూడు రూపాయలు.

వివిధ భారతి



సెప్టెంబర్ 1-వ తేదీ శుక్రవారం
నుండి సెప్టెంబర్ 15-వ తేదీ
శుక్రవారం వరకు

I వ ప్రసారము
ఉ॥ 7.00 నుండి 9.30

II వ ప్రసారము
10.15 నుండి 12.30 వరకు

III వ ప్రసారము
మ॥ 2.00 నుండి 5.30

IV వ ప్రసారము
సా॥ 6.30 నుండి 10.40

శనివారములు IV వ ప్రసారము
6.30 నుండి రా॥ 11.10 వరకు

ప్రసారము I
7.00—8.30
40.71 మీ (6085 కిలోసై)
7.00—9.30
41.32 మీ (7260 కిలోసై)

7.00 వందనవార్ — భక్తిమాలిక
7.31 అర్చన
7.40 [illegible] — కార్యక్రమ విశేషాలు
కావ్యమాధురి [ఆదివారములలో]
[illegible] జ్యోతి [మిగతా రోజులలో]
7.45 [illegible]
8.00 [illegible] — జానపద ప్రాంతీయ సంగీతం
8.15 హిందీలో వార్తలు
8.30 జయమాల
9.30 ప్రసారసమాప్తి

ప్రసారము II
10.15—12.30
31.55 మీ (9510 కిలోసై)

10.15 [illegible]
10.30 రంగ్ తరంగ్
10.50 హిందీలో వార్తలు
10.55 సంగీత సేతు
11.00 జయమాల

ఆదివారాలు ముఖ్యమైన పండుగ దినాలు

11.00 చిత్రధ్వని — సంక్షిప్త శబ్దచిత్రం (హిందీ)
(ప్రతి నెలా 1, 3, 5 ఆదివారములలో పండుగ రోజులలో)
[illegible] — సంగీతం, హాస్య రచనలు, నాటికలు
(ప్రతి నెలా 2, 4 ఆదివారాలు పండుగ దినాలు)
12.00 జయమాల

12.30 ప్రసార సమాప్తి

మ॥ ప్రసారము III
31.25 మీ (9610 కిలోసై)
31.33 మీ (9575 కిలోసై)
(ఆదివారాలు పండుగ దినాలు)

2.00 [illegible] — మీ యింట్లో అందరికి
(వారములో ఇతర రోజులలో)
2.00 [illegible] — సంగీత కదంబం
(వారములో అన్నిరోజులలో)
2.30 మనోరంజన్
3.30 [illegible] — పాటలు, [illegible]

కర్ణాటక సంగీత కార్యక్రమము

3.45 [illegible]

4.40—5.30
31.10 మీ (9615 కిలోసై)
4.00—4.30
31.33 మీ (9.575 కిలోసై)

4.00 [illegible]
4.30 [illegible] — [illegible]
((ఆది, [illegible], శుక్రవారాలు))
5.30 ప్రసార సమాప్తి

సా॥ ప్రసారము IV
6.30—9.35
31.33 మీ (9575 కిలోసై)
6.30—10.40—11.10
49.36 మీ (6085 కిలోసై)

6.30 [illegible] — [illegible] గీతాలు
6.45 జయమాల — [illegible]
7.45 [illegible] — [illegible]
8.00 [illegible]
8.10 హిందీలో వార్తలు
8.15 రాగరంగ్
8.45 సంగీత
9.00 [illegible] — [illegible]
9.15 [illegible] — [illegible], [illegible]
9.30 [illegible] — [illegible]
10.30 [illegible]
10.35 హిందీలో వార్తలు
10.40 ప్రసార సమాప్తి

శనివారములు

10.30 [illegible] — [illegible] సంగీతం
11.00 [illegible]
11.05 హిందీలో వార్తలు
11.10 ప్రసార సమాప్తి


బెంగుళూరు—బి
365.9 మీ (820 కిలోసై)
వివిధభారతి (బి)

ప్రసారము	I	ఉ॥ 7.00 నుండి 9.30
,,	II	,, 10.15 నుండి 12.30
,,	III	మ॥ 2.00 నుండి 5.30
,,	IV	సా॥ 6.30 నుండి 10.40 వరకు


శనివారం మాత్రం IV ప్రసారం రా॥ 11.10 గంటల వరకు

ఇతర వివరములకు : ప్రొడ్యూసర్, 'వివిధభారతి' ఆకాశవాణి, [illegible] కు వ్రాయండి.

Printed at Arutperunjothi Press, Madras-1—Edited and Published by the Station Director All India Radio, Madras-4,




"మా వూరిలో ప్రదర్శన క్షేత్రం" పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేరు గ్రామంలో ప్రత్తి పండించు క్షేత్రం (విజయవాడ కేంద్రమునుండి ఇటీవల ప్రసారితము)




ఇటీవల మద్రాస్ కేంద్రమునుండి ప్రసారమైన ప్రశ్నోత్తర కార్యక్రమము నిర్వహణ: శ్రీ కె. చిరవ్వాం



పి. ఎస్. పి. దీక్షితులు (ఉషశ్రీ) 'కథానిక రచన ఇతివృత్తము' పై ప్రసంగం (హైదరాబాద్, సెప్టెంబర్ 5)



రాజేశ్వరీ పద్మనాభన్: వీణ (మద్రాస్, సెప్టెంబర్ 9)



సి. రామమోహనరావు రచన-బరువు గుండెలు (నాటిక)
(విజయవాడ, సెప్టెంబర్ 9)

Regd. No. M. 5404



ఆకాశవాణి బెంగుళూరు కేంద్రంనుండి ప్రసారమగు ఇంగ్లీషు పాఠం- కార్యక్రమంలో పాల్గొను శ్రీ జె. ఎమ్. ఉరే కుమారి మేరీ ఫ్లోరా (సెప్టెంబర్ 9)



డి. కె. పట్టమ్మాళ్: గాత్రం (మద్రాస్, సెప్టెంబర్ 9)










జి. వైదేహి (మద్రాస్, సెప్టెంబర్ 12)



డా॥ వి. రాఘవన్: 'Kshetragna Padas' అను విషయంపై ప్రసంగం (ఆంగ్లం) (సెప్టెంబర్ 8)



ఎమ్. బాలమురళీకృష్ణ: తత్వాలు, భజనలు (విజయవాడ, సెప్టెంబర్ 11)